17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

గురువారం | 02 మే 2024 | పేజీలు 10



అడవిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

# చిత్తూరుకు తాగునీరు అందించడమే లక్ష్యం

- అభివృద్ధి కోసం టిడిపికి ఓటేయండి
- 2026 సంక్రాంతికల్లా చిత్తూరుకు నీళ్ళు అందిస్తాం
- అడవి పల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన ఉమ్మడి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరంలోని ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా మంచి నీరు అందించడమే తన లక్ష్యం అని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. ఈ మేరకు బుధవారం అన్నమయ్య జిల్లా కె.వి.పల్లె మండలంలోని అడవి పల్లి రిజర్వాయర్‌ను మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జనసేన చిత్తూరు నియోజకవర్గ కన్వీనర్ దయారాం, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కేంద్ర నిధులు అమృత్ పథకం ద్వారా అడవి పల్లి పల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరుకు పైప్ లైన్ ద్వారా నీరు తరలించడానికి 750 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు చేసి దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయని, వైసీపీ పాలకులు మిగిలిన ముప్పై శాతం పనులు పూర్తి చేయకుండా చిత్తూరు నగరంలోని ప్రజల దాహర్తి తీర్చే కార్యక్రమాన్ని అడ్డుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. చిత్తూరు ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని, 2026 సంక్రాంతి కల్లా చిత్తూరు నగరానికి అడవి పల్లి రిజర్వాయర్ నుండి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ దోచుకోవడం దాచుకోవడం పోల్చడం తప్పితే వేరే పనులు తెలియని వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. 2018లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి వెంకయ్య నాయుడుతో



మిగతా 02 ▸▸

# కార్మికుల సంక్షేమం... ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

- గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు, చంద్రన్నబీమా అమలు పక్కా...
- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు





టీఎన్టీయుసీ నాయకులతో కలిసి జండా ఆవిరిస్తున్న ఎన్డీఏ నేతలు

గేట్లకు వెల్డింగ్ చేస్తున్న ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కార్మికుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టో ప్రాధాన్యత ఇచ్చిందని తెలుగు దేశం పార్టీ, బీజేపీ బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాహనాలపై పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే తగ్గిసామని చెప్పారు. మే డే సందర్భంగా స్థానిక చేపల మార్కెట్ సమీపంలోని సాయి బాబా గుడివద్ద టిఎన్‌టియూసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని తెలుగుదేశం జెండాను తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ తో కలిసి ఆవిష్కరించారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆరణి శ్రీనివాసులు ఇనుప గేట్లకు వెల్డింగ్ చేసి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ శ్రమ దోపిడిని ఎదిరించి పని గంటలు సాధించిన రోజు మేడే అని అన్నారు. తెలుగుదేశం, బిజేపి, జనసేన

మిగతా 2లో

## ప్రశాంత వాతావరణంలో
# ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలి

- ఎన్నికలు ముగిసే వరకు హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు కాపాడాలి
- నిష్పక్షపాతంగా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి
- నేర సమీక్షలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికలు ముగిసేంతవరకు హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు కాపాడుతూ నిష్పక్షపాతంగా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నెర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న

మిగతా 2లో





# ప్రజలను మభ్యపెడితే అధికారం రాదు

- కలగూర గంప హామీలు - మీ పాలన అనుభవించారు

- వైసిపి అభ్యర్థి మేరుగ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలనుకుంటున్న చంద్రబాబు కలలు కల్లలే అవుతాయని గూడూరు వైసిపి అభ్యర్థి మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండలాలు..గ్రామాలను విస్తృత ప్రచారంతో నాయకులను సమన్వయం చేసుకుంటూ సాగుతున్నారు. ఈ సందర్భంగా మేరుగ మాట్లాడుతూ చంద్రబాబు మ్యానిఫెస్టోతో ఉన్న కాసింత భ్రమలు కూడ ప్రజల్లో తొలగి పోతున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంక అయిపోతోందని నాలుగు సంవత్సరాలుగా గగ్గోలు పెట్టిన ప్రతిపక్ష నాయకుడు అంతకు మించి అన్నట్లు అవే పథకాలను రంగులు పులిమి మ్యానిఫెస్టో ప్రకటించి తమ చేతగాని తనాన్ని బయట పెట్టుకున్నట్లు ఆరోపించారు. బడ్జెట్‌కు ఎలా సమకూరనుస్తారో పేర్కొనకనే పథకాలు ప్రకటించిడం ప్రతిసారి 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అనే ఆయన చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. ఆయన పథకాలు అమలు చేస్తే రాష్ట్రం అమెరికా అవుతుందా అని ప్రశ్నించారు. అధికారం కోసం ఎంతకైనా దిగజారే చంద్రబాబు నైజం 2014-19 పాలనలోనే ప్రజలు చవి చూశారని తెలిపారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేసిన పాపాన పోని చంద్రబాబు ఇపుడు మళ్లీ

మిగతా 2లో

# రెండవ విడత ఈవీఎం ర్యాండమైజేషన్

## జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు నిర్వహించారు.బుధవారం జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్లు వేసిన అభ్యర్థులు, పార్టీల ఏజెంట్ల సమక్షంలో రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ నిర్వహించారు. గతం లో జిల్లా కేంద్రం లోని ఈ వి యం గోడాన్ నందు మొదట విడతగా కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి,దాని పరిధిలోని పార్లమెంట్‌కు సంబంధించిన కేటాయించిన ఈవీఎంలను పరిశీలించడం జరిగిందని. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 226 పోలింగ్ కేంద్రాలకు సంబంది ఈవీఎంలను రెండో విడతగా కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్, బ్యాలెట్ యూనిట్,బియు 226 కంట్రోల్ యూనిట్ సియు - 226, 226 వివి ప్యాట్ల ను అభ్యర్థులు ఏజెంట్లు సంక్షమలో ఆరు రౌండ్లు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాల కు కేటాయించడం, బీయులు, సీయులు, వీవీ ఫ్యాట్ 20 శాతం రిజర్వు లో ఉంచడం జరుగుతుందని

మిగతా 2లో



అభ్యర్థులు, ఏజెంట్లతో మాట్లాడుతున్న జేసీ, చిత్తూరు నియోజకవర్గ ఆర్వో పి శ్రీనివాసులు

# ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

**(మొదటి పేజీ తరువాయి...)**

పార్టీలు కార్మిక పక్షపాత పార్టీలన్నారు. గత టీడీపీ పాలనలో అమలు చేసిన చంద్రన్న భీమా పథకం అమలుకు నిర్ణయించడం మూలంగా కార్మికులకు ఎంతో మేలని తెలిపారు. బ్యాడ్జి కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్ కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్ కు ఏటా పదిహేను వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని ఉమ్మడి మ్యానిఫెస్టోలో పొందుపరచడం ఎంతో కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, నగర టిడిపి అధ్యక్షులు చినబాబు, జనసేన నాయకులు కూరపాటి సురేష్ బాబు, టిఎన్ టియూసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింధూజ, రెడ్డప్పనాయుడు, ఆముదల తులసి దాస్, జగన్నాథం, చేజర్ల మనోహర చారి, శంభోల హరినాథ్ పాల్గొన్నారు.

# కిలివేటి గెలుపే లక్ష్యంగా దూకుడు పెంచిన దువ్వూరు



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైసిపి ప్రచారాలతో హోరెత్తి పోతుంది. అటు గ్రామస్థాయి నా యకుడి నుండి, మండల స్థాయి నా యకుడు వరకు ఎవ రికివా రుగా ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు. ప్రచార వాహనాలు చెవులు గింగురు మనేలా ప్రచార సమాచారాన్ని ప్రజల్లో హోరెత్తిస్తున్నారు. ఈ దిశగానే సూళ్లూరుపేట చెంగాలమ్మ దేవస్థానం బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు దూకుడు పెంచారు. కిలివేటి సంజీవయ్య గెలుపే లక్ష్యంగా ఆయన తనదైన శైలిలో ప్రచారంలో నిమగ్నమై ఉంటున్నారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలసి మండలంలోని నెల్లూరుపల్లి, ముచ్చలగుంట, నేలపట్టు, మైలాంగం కొత్తపల్లి, గ్రామాల్లో పర్యటన సాగించారు. ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ముచ్చటగా మూడవసారి మన అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను తిరుపతి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి గురుమూర్తిను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఓటరుకు సూచించారు. ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడు, నవరత్నాల అమలుకు ఆది పురుషుడు జననేత జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రచారంలోప్రసంగిస్తున్నారు.మీకు అవసరమైన పథకాలు, అభివృద్ధి జరిగే పనులన్నీ ఈ కరపత్రాలలో ఉన్న వాటిని చదువుకొని అవగాహన మన అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్ లు, గోపిరెడ్డి, రామయ్య, నాగురయ్య, సురేందర్రెడ్డి వైకాపా నేతలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్ధులను గెలిపించాలని బిజెపి విస్తృత ప్రచారం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎన్డీయే కూటమి తిరుపతి బిజెపి ఎం పిగా పోటీ చేస్తున్న డాక్టర్ వరప్రసాద్ రావును,అదే విధంగా గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాశిం సునీల్ కుమార్ లను భారీ మెజార్టీ తో గెలిపించాలని బిజెపి నాయకులు నరసప్ప పేర్కొన్నారు. బుధ వారం గూడూరు పట్టణంలో కూటమి అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా సనత్ నగర్, నరసయ్యగుంట, ధూర్జిటి నగర్, సాధుపేటసెంటర్లో కొంత భాగము, కరణాలు వీధి లలో గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయుకులు నరసప్ప, దయాకర్ లతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో నాయుకులను పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారం సందర్భంగా నరసప్ప మాట్లాడుతూ దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరచిన పథకాల కరపత్రాలను గడపగడపకు పంపిణీ చేశారు. ఈ ప్రచారంలో తిరుపతి బిజెపి పార్లమెంటు కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ఓబీసీ అధ్యక్షులు కటికాల సురేష్, టౌన్ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, ఈరుబోయిన వెంకటేష్ యాదవ్, టౌన్ ఉపాధ్య క్షులు ఐ సురేష్ బాబు, టౌన్ కార్యదర్శి నీలిధనుంజయ, యువ మోర్చా అధ్యక్షులు శంకర్, పి చంద్ర, శివ. బిజెపి కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# ఘనంగా సిద్ధారెడ్డి జనార్ధన్‌రెడ్డి వర్ధంతి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం గూడూరు వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు కీ!! సిద్ధారెడ్డి జనార్దన్ రెడ్డి తృతీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం సిదధారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీకిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు సిద్ధారెడ్డి జనార్దన్ రెడ్డి గూడూరులో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అలఘనాద స్వామి దేవాలయం చైర్మన్ గా దేవస్థానం యొక్క అభివృద్ధికి అనేక రకాల సంస్కరణలు చేపట్టడం జరిగిందనంనారు. ఆయన మరణానంతరం ఆయన పేరుతో ప్రతి నెలలో నిరుపేద రెడ్లకు తలసరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశార ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సిద్ధారెడ్డి సుధీర్ రెడ్డి మరియు రెడ్డి సంఘ ప్రతినిధులైన దశ రాధరామిరెడ్డి. సిద్ధారెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ధనంజయ రెడ్డి, జైపాల్ రెడ్డి, సనత్ కుమార్ రెడ్డి. కిషోర్ రెడ్డి. హరి, రాధాకృష్ణారెడ్డి, హరనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరుకు తాగునీరు అందించడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి...)**



మాట్లాడి అమృత్ పథకం ద్వారా కేంద్ర నిధులను చిత్తూరు దాహార్తి తీర్చడానికి విడుదల చేయించారని చెప్పారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి ముప్పై శాతం పను లను ఆపేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రతి ఒక్కరూ సంక్షేమం అభివృద్ధికి ఓట్లేసి గెలి పించాలని, అది ఒక్క నారా చంద్రబాబు నాయు డు తోనే సాధ్యమవుతుందని అన్నారు. జనసేన చిత్తూరు నియోజకవర్గ కన్వీనర్ దయారాం మాట్లా డుతూ అడవి పల్లి రిజర్వాయర్ నీటిని చిత్తూరుకు తరలించేందుకు జనసేన టిడిపి బిజెపిలు కట్టుబడి ఉన్నా యని పేర్కొన్నారు. చిత్తూరుకు మంచి జరగకుండా చేయాలని వైసిపి నేతలు పన్నుతున్నారని, ప్రజలు దీనిని గమనించి మే నెలలో జరిగే ఎన్నికల్లో ఉమ్మడి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను విజయం దిశగా తీసుకె ళ్లేందుకు అమూల్యమైన ఓట్లను సైకిల్ గుర్తుపై ముద్రించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అమృత పథకం ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి 250 కోట్లు నిధులు కేటా యిస్తే దానిని సక్రమంగా పనులు పూర్తి చేయకుండా ఆపేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు యశ్వంత్, సంతోష్, ఆరిఫ్, భాను, రూపేష్, వెంకటేష్, పవన్, హేమరాజు, భరత్, రాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నేతలు గురజాల మహాదేవ సందీప్, దగ్గుపాటి వేంకటేశ్వర చౌదరి, రాజశేఖర నాయుడు, గాలి సుధాకర్ నాయుడు, కేవి పల్లి మండలం మాజీ ఎంపిపి రఘురామిరెడ్డి, రమణ, గురజాల కుమార్, ద్వారక, బీజేపీ నేతలు రాజేంద్ర నాయుడు, యువ మోర్చ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి...)**



గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, హత్య, హత్యాయత్నం, దొంగతనాలు, దారి దోపిడీ, చైన్ స్నాచింగ్, చీటింగ్, మానభంగం, పోక్సో కేసులు, మోసపూరితంగా నమ్మకద్రోహం, రోడ్ యాక్సిడెంట్లు, మూక అల్లర్లు, ఎన్.డి.పి.ఎస్ కేసులు, మిస్సింగ్ కేసులకు సంబంధించి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత ఎస్హెచ్ఓల ద్వారా అడిగి తెలుసుకుని, త్వరగా దర్యాప్తు పూర్తి చేయుటకు అవసరమైన ప్రణాళికను దిశా నిర్దేశం చేశారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో భద్రతకు సంబంధించి ఎలాంటి సంఘటన జరిగిన జాతీయ స్థాయిలో ప్రభావం చూతుందన్నారు. కావున అధికారులు అందరూ చట్ట ప్రకారం చిత్తశుద్ధితో తమ విధులు నిర్వర్తిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఎన్ఫోర్స్మెంట్ విధులను సక్రమంగా నిర్వర్తించని తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. సబ్ డివిజన్ల వారీగా సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను సంబంధిత ఎస్హెచ్ఓ ల ద్వారా అడిగి తెలుసుకుని, ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి ముందే పాటించాల్సిన 72-గంటల ముందస్తు ప్రణాళిక, 48-గంటల ముందస్తు ప్రణాళిక, 24-గంటల ముందస్తు ప్రణాళికల గురించి వివరించి ప్రతి ఒక్కరూ సిద్ధం చేసుకుని ఆ ప్రణాళిక మేరకు శాంతి భద్రతలను కాపాడి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్లు, ఇతర అనుమానితులను బైండోవర్ చేయడంలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. అవకతవకలకు పాల్పడితే భారత ఎన్నికల సంఘం వారు తీసుకునే చర్యలకు గురవుతారు అని తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియలో జిల్లా వ్యాప్తంగా ఒక్క పోలింగ్ కేంద్రంలో కూడా ఎలాంటి ఘటనలు జరగకుండా సంబంధిత ఎస్.హెచ్.ఓ లు ముందస్తుగా ప్రణాళిక మేరకు కఠిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రతిరోజు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, స్థానికులతో మమేకమై పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఎస్సై నుండి డీఎస్పీ స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులలో చిత్తశుద్ధిగా క్షేత్రస్థాయిలో చట్ట ప్రకారం పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం అన్నారు. ఈనెల ఐదు నుంచి ఏడు వరకు జిల్లావ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, రాజేంద్ర సెబ్, విమల కుమారి నేర విభాగం, శివరామిరెడ్డి తిరుమల, ఎస్బి డిఎస్పి భాస్కర్ రెడ్డి, జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెడితే అధికారం రాదు

**(మొదటి పేజీ తరువాయి...)**

అధికారం కోసం అలవికాని హామీలను ఇచ్చినట్లు తెలిపారు.అదే తమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని వాటిని కూడ పేద ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని అమలు చేసిన ఘనత దక్కించు కున్నారని పేర్కొన్నారు. ఇక తనకు చెప్పేందుకు ఏమీ లేనట్లు లేని "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"పై అపోహలు కల్పించే పనిలో ఆ పార్టీ అధినేత, నాయకులు, అనచరులు ఉన్నారన్నారు. కేంద్ర అమలు చేస్తున్న ఈ చట్టంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. చట్టం తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వం (బిజెపి)తో జట్టు కట్టి వారిని ప్రశ్నించలేని దౌర్భాగ్యం తెలుగుదేశంది అన్నారు. ప్రజలను మభ్య పెట్టే పనులు కాకుండా చిత్తశుద్ధితో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. పేదల అభ్యున్నతికి కోసం పని చేశాం కాబట్టే మీకు మంచి జరిగి ఉంటే మాకు ఓటు వేయండని కోరుతున్న నాయకుడు మా ముఖ్యమంత్రి అన్నారు. గూడూరు నియోజకవర్గంలోనూ పడకేసిన అభివృద్ధిని ముందుకు తీసుకు పోయిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా ముందుకు సాగని పనులను పూర్తి చేయగలిగిన తాము రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో తీరప్రాంతంలోని పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేసి వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణపట్నం పోర్ట్ ఆదారిత పరిశ్రమలు, క్రిస్ సిటీ అభివృద్ధితో ఈ ప్రాంత రూపు రేఖలు మారుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో శర వేగంగా నిర్మాణంలో ఉన్న భారతమాల, సాగరమాల ప్రాజెక్ట్‌ల నిర్మాణంతో ఈ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని తట్టుకుని ప్రజలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసిన ముఖ్యమంత్రి రానున్న రోజుల్లో అభివృద్ధితో రాష్ట్రం దశ... దిశ మారుస్తారని పేర్కొన్నారు.

# రెండవ విడత ఈవీఎం ర్యాండమైజేషన్

**(మొదటి పేజీ తరువాయి...)**

తెలిపారు, అనంతరం జిల్లా ఈవియం గోడాన్ నుండి పివి కె యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి బియులు, సి యులు, వి వి ప్యాట్ల ను పోలింగ్ కేంద్రాల నెంబర్లు వారిగా స్ట్రాంగ్ రూమ్స్‌లో అభ్యర్థులు సమక్షంలో పెట్టడం తో అభ్యర్థులు ఏజెంట్లు సంతృప్తి చెందారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఓ లు శ్రీనివాసులు రెడ్డి,విజయలక్ష్మి, నామినేషన్లు వేసిన అభ్యర్థులు, పార్టీల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తమిళ సినీ నటుడు అజిత్ కుమార్ జన్మదిన వేడుకలు



అన్నదానం చేస్తున్న దృశ్యం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక గంగన పల్లి నందు గల నిరాశ్రయ వసతి గృహం లో బుదవారం తమిళ సినీ నటుడు అజిత్ కుమార్ న్మదిన వేడుకలను ఆయన అభిమానులు వీరం వినోద్, ఆకాశ్, నాని, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం నిరాశ్రయ వసతి గృహంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. తమిళ సినీ నటుడు అజిత్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

## ఎన్డీఏ అభ్యర్థుల గెలుపునకు ఎమ్మార్పీఎస్ ప్రచారం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి బుధవారం చిట్టమూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సిసింద్రీ మాదిగ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని పేరంటాలమిట్ట, మల్లాం, ఆరూరు, ఒత్తూరు, ధరఖాస్తు గ్రామాల్లో పర్యటించి,ప్రచారం నిర్వహించారు. కూటమితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమన్న వారు ఎన్డీఏ కూటమి గెలిస్తే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు.తేదేపా గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్,భాజాపా తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పల్లిపాటి మస్తాన్, చిటమూరు మండల ఇంచార్జి కాంటెపాలి మస్తాన్, సీనియర్ నాయకులు గోవిందు శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాసారం విజయలక్ష్మి, చిల్లకూరు మండల ఇంచార్జి మంద మల్లికార్జున్, గూడూరు టౌన్ అధ్యక్షులు కనుపూరు శివయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాములు గుడి భూముల్లో అక్రమ లేఔట్‌లు చేసి అముతున్న దళారులు!

**– పట్టించుకోని అధికారులు**

**రామకుప్పం, మేజర్‌న్యూస్ :** రామకుప్పం గ్రామ పంచాయతీ కొంత మంది దళారులు అక్రమంగా రాములు గుడి భూమిని ఆక్రమించి సైట్లు చేసి అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు రామకుప్పం పంచాయితి లో ఖాళీగా ఉన్న భూమి దొరికితే చాలు అక్రమంగా అమ్మేస్తున్నారు జగనన్న కాలనీలోనూ అలాగే వంకపురంబోకును కూడా అమ్ముకునేసారు.వీటికి అంత రెవెన్యూ అధికారుల సపోర్టు వుంది అని ప్రజలు ఆరోపిస్త ఉన్నారు. దీనికి సంబంధించిన అధికారులు రామకుప్పం పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భూములను మరియు గుడి భూమిని ఆక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పై అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

## గంటసాల విగ్రహానికి పాలాభిషేకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఘంటసాల మన మధ్య లేకున్నా వారి పాడిన పాటలుతో వారు నిత్యం బ్రతికే వున్నారు. ఘంటసాల పైన, వారి పాటల పైన, మిక్కిలి మక్కువ గల రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ప్రతి నెల ఒకటో తారీఖున తిరుపతిలోని ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి వారి పట్ల తమకు గల అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఘంటసాల విగ్రహాన్ని మంచి నీటితో శుభ్రం చేసి, అనంతరం పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని శాంబోలా హరి నాథుకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు సురేష్ స్వామి ,టీచర్ తిరుమలయ్య, టీ.సుబ్రమణ్యం రెడ్డి, చెంగల్ రావు, ఆది స్వామి, చంద్ర శేఖర్ రెడ్డి, పద్మనాభం పాల్గొన్నారు.

## గెలుపు ధీమాతో జోరుగా.. హుషారుగా వైసీపీ ప్రచారం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ నందు ఎన్నకల ప్రచారం నిర్వహించారు. రాజేష్‌కు సాదర స్వాగతం తెలుపుతూ, పూలమాలలు, హరతులు, నినాదాలతో, వైసీపీ అభిమానులు తమ అభిమానము చాటుకున్నారు. వైసీపీ వరదయ్యపాలెం మండల కన్వినర్ నాయుడు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు విభాగల ప్రతినిధులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ప్రచారంతో వరదయ్యపాలెం లో వైసీపీ భారీ మెజారిటీ సాధిం చటం తథ్యం అని వైసీపీ శ్రేణులు తమ అభిప్రాయం వ్యక్తపరిచారు.భోజన విరామం అనంత రం మరింత జోష్‌తో ప్రచారం జోరు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జెసిఎస్ కన్వీనర్ చిన్న,వినోద్ యాదవ్,విజయ్,రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,వడ్డెర సంఘం నాయకుడు శ్రీనివాసులు, పలువురు జిల్లా, మం డల, గ్రామ,వార్డు స్థాయి నాయకులు, మహిళలు, జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరణి గెలుపు నకు ఇంటింటి ప్రచారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం ఎన్డీఏ కూటమి నా యకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. బుధవారం 17వ డివిజన్ పరిధిలోని 158.159.160 బూత్ లలో ఆర్ మునిరామయ్య ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రక టించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలి పించాలని గోపాల్ రాజ్ కాలనీ, ఎల్లప్ప రెడ్డి క్వార్టర్స్, దాసరి మఠం, గాంధీపురం ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఇందులో ఎన్డీఏ కూటమినేతలు ముని, జయచంద్ర, సంపత్, మల్లీ శ్వరి, చిన్నబ్బా, జేఎంసీ ఎంప్లాయిస్ నరేష్, చందు, ఆర్ నాగభూషణం ప్రజలు పాల్గొన్నారు.

# మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించి గెలిపించండి

**- మాజీ మంత్రి పరసా రత్నం**



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** మీ ఇంటి ఆడపడుచుగా మీ ముందుకు వచ్చింది. మీ విలువైన ఓట్లు వేసి గెలిపించమని కోరుతోంది, ఆదరించి ఉమ్మడి పార్టీ తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని గెలిపించాలని మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ఓటర్లను కోరారు. బుధవారం అభ్యర్థి నెలవల విజయశ్రీ తో కలసి దొరవారిసత్రం మండల పరిధిలోని మినమలమూడి, తొగరాముడి, మీజూరు, కొక్కుపల్లి వారికండ్రిగ గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. మన పార్టీ అభ్యర్థి, నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన మీ ఇంటి ఆడపడుచు లాంటి విజయ శ్రీ విజయానికి మీ అందరి సహకారం కావాలని ఆయా గ్రామాల్లో ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ మన రాష్ట్రాని అభివృద్ధి చేసే నాయకుడు కావాలి, మీ గ్రామాల అభివృద్ధి జరగాలి, అందుకే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలి అంటూ ఓటర్లను కోరారు. 6 గ్యారంటీ పథకాలు అమలు నోచుకోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాస్ నాయుడు, మాజీ అధ్యక్షులు పామంజి శ్రీనివాసులు, ఎస్సీసెల్ అధ్యక్షులు గోను జకరయ్య, మాజీ జెడ్పిటిసి ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి, మైనారిటీ సెల్ షబ్బీర్, కిషోర్ నాయుడు, మినమలమూడి మాజీ సర్పంచి శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, బీసీ విభాగం నాయకులు వంకాసుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్య యాదవ,పురుషోత్తం యాదవ్, యూత్ నాయకులు సుబ్రహ్మణ్యం, రవీంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను ఆదరించండి.. అందరికీ తోడుగా ఉంటాం

**– చిట్టమూరు ఎన్నికల ప్రచారంలో**
**వైయస్సార్సీపి గూడూరు అభ్యర్థి మేరుగ మురళీధర్**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సంక్షేమ ఫలాలను ఇంటింటికీ అందించి, అభివృద్ధిలో అందరికీ అండగా నిలిచిన వైఎస్ఆర్సిపి జెండాను ఆదరిం చాలని, అందరికీ తోడుగా ఉంటామని ఆ పార్టీ గూడూరు అభ్యర్థి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు.బుధవారం చిట్టమూరు మండలంలోని ఎల్లసిరి, అరవపాలెం,ఈశ్వరవాక,ఆలేటిపాడు, మల్లాం,పలు పంచా యతీల్లో స్థానిక నాయకులతో కలిసి, మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మేరుగ మురళీధర్,తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయా గ్రామాలలో మాట్లాడుతూ గతంలో హామీలను 10



శాతం కూడా అమలు చేయకుండా కొత్త మేనిఫెస్టోతో మోసాలకు తెర లేపిన చంద్రబాబును నమ్మేస్థితిలో లేరని ఎద్దేవ చేశారు. బాబు మోస పూరిత, సాధ్యం కానీ హామీలతో యువతను మోసం చేయాలని చూస్తు న్నారని దీనిపై అందరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాధ్యమయ్యే హామీలు, యువతకు చిత్తశుద్ధితో మార్గదర్శకంగా హామీలు అమలు చేసి చూపిన వైఎస్సార్ సీపీ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు.అందరికీ అందుబాటులో,పేదలకు అండగా, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ముద్రించి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. పేదలందరికీ అండగా ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలన్నారు.ప్రతి గ్రామంలో అడుగ డుగునా జననీరాజనాలు పలికారు.స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పూల వర్షం కురిపిస్తూ, పూలమాలలు, శాలువా లతో సత్కరించి,తప్పెట్లు,తాళాలతో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఊరూరా జనం,జనం ప్రభంజనమై హోరు పెంచి ప్రచారం నిర్వహించగా, ఫ్యాన్ జోరందుకుంది.ఈ కార్యక్రమంలో చింతంరెడ్డి కృష్ణ మోహన్ రెడ్డి, కామిరెడ్డి కస్తూరి రెడ్డి, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్, వైఎస్సార్సీపీ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి, చెన్నారెడ్డి బాబురెడ్డి, దువ్వూరు శేషురెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ సాహెబ్, మేరిగల మధుసూదన్ యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికులారా ఏకంకండి



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** పట్టణంలో బుధవారం మేడే పర్వదిన సందర్భంగా కార్మికులు, కష్టజీవుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి పురస్కరించుకుని పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిఐటియు మండల అధ్యక్షులు మహేష్ బాబు పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం సిఐటియు కార్యాలయం వద్ద యుటిఎఫ్ మాజీ నాయకులు రాజశేఖర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు శివవకవి ముకుంద మాట్లాడుతూ మేడే నాడు ప్రపంచంలోనే కార్మికుల ఐక్యత కోసం ఎర్రజెండా ఉద్భవించిందన్నారు. సిఐటియు నాయకులు చాపల వెంకటే శ్వర్లు, మహిళా సంఘం నాయకులు పద్మమ్మ, యుటిఎఫ్ నాయకులు రాజశేఖర్ రెడ్డి,సుబ్బారావు తదితరులు మేడే యొక్క ఆవశ్యకతను తెలిపి కార్మికులుకు ఉద్యోగ,ఉపాధ్యాయులు ఐక్యంగా ఉండాలని పోరాటాలే మన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్సయూనియన్ నాయకురాలు శ్యామలమ్మ, హమాలీ యూనియన్ రమణయ్య, వేలు, మున్సిపల్ యూనియన్ నాయకులు హరి, మధు ఇతర కార్మిక రంగాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సేవలు మరువలేనివి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా శిక్షణ సంస్థ జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి డైట్ ప్రిన్సిపాల్ శేఖర్ అధ్యక్షుడు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకొని డైట్ కళాశాలలో పదవీ విరమణ చేయుచున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌ని ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం మరియు బోధ నేతల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇతను రాష్ట్రపతి దగ్గర వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారని ఇతని సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, అ ధ్యాపకులు చెంగల్ రాజు, ప్రభాకర్ రాజు, రెడ్డి వెంకటరమణ, నాగరాజునాయక్, శ్రీని వాసుల రెడ్డి, కార్యా లయసిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాచ్యపరిశోధన సంస్థను ఎన్నారై బృందం సందర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్యపరిశోధన సంస్థలో భద్రపరిచిన ప్రాచీన రాతప్రతులను ఎన్నారై బృందం సందర్శించి పరిశీలించారు. బుధవారం విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి అనుమతితో సంస్థలో భద్రపరచబడిన ప్రాచ్యపరిశోధన సంస్థను అమెరికాలో అట్లాంటా రాష్ట్రంలో జార్జియాలో ప్రతిష్టాత్మక కంపెనీలు నిర్వహిస్తున్న శ్రీనురెడ్డి(సెరినిటీ ఇన్ఫోటెక్),ఉపేంద్ర రెడ్డి(విజన్ ఇన్ఫోటెక్), రాజశేఖర్ రెడ్డి (సివిజన్ ఇన్ఫోటెక్) ప్రవాస భారతీయులు సందర్శించి రాత పత్రాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాళపత్ర, కాగిత ప్రతుల్లో నిక్షిప్తం చేసిన జ్ఞానసంపదను, లిపులు, అందమైన అక్షరాలు తీర్చడంలో మన ప్రాచీనులు కనబరచిన నైపుణ్యాన్ని సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. మన ప్రాచీన



జ్ఞానాన్ని సంరక్షిస్తున్న సంస్థ అభివృద్ధికి నవీనీకరణకు తాము సహకరిస్తామన్నారు. వీరితో పాటు డా.సుందర్ రాజారెడ్డి, మధుసూధన రెడ్డి సంస్థను పరిశీలించిన వారిలో ఉన్నారు.

## మేడే స్ఫూర్తితో..కార్మిక హక్కులను కాపాడుకుందాం!

- ఎన్నికలలో కార్మిక వ్యతిరేకులను ఓడించండి
- మేడే సభలలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడు కుంటామని మరిన్ని పోరాటాలు ఉధృతంగా చేయాల్సిన రోజులు వచ్చాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని సిఐటియు సీనియర్ నేత అవనిగడ్డ వీర వర్మ ఎగురవేశారు. జరిగిన సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. కందారపు మురళి ప్రసంగిస్తూ ఈ మేడేకి ప్రాధాన్యత ఉందని లోక్ సభ, శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో కార్మిక వ్యతిరేకులను ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా హక్కుల హననం జరుగుతున్నదని మతాల మధ్య విద్వేషాలు పెంచడానికి పథకం ప్రకారం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వైవిధ్యానికి కేంద్రంగా ఉన్న దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టడం దాని నుంచి రాజకీయ లబ్ది పొందడం, ప్రజల భావోద్వేగాల ఆధారంగా ఎన్నికలలో లబ్ది పొందాలని అదేపనిగా ప్రయత్నం చేయటం బిజెపికి అలవాటైన విద్యగా విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్లలో ధరలు పెరిగాయని,అవినీతి, అక్రమాలు నిత్య కృత్యమయాయని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాలేదని, రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని కందారపు మురళి ఎత్తి చూపారు. బిజెపి విధానాలను పార్లమెంటులో టిడిపి, వైసిపిలు బలపరుస్తూ రాష్ట్రంలో బిజెపికి నకలుగా తయారయ్యారని ఆరోపించారు. జూన్ 4వ తేదీ తరువాత రాష్ట్రంలో, దేశంలో బిజెపి అనుకూల ప్రభుత్వాలు ఏర్పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అనంతరం స్విమ్స్ కార్మికులు ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ సభలో కందారపు మురళి, వేణుగోపాల్, గంగులప్ప, రవి, ముత్తు, సూరిలు ప్రసంగించారు. సిఐటియు పతాకాన్ని యూనియన్ అధ్యక్షులు రవి ఎగురవేశారు. అనంతరం రుయా ఆసుపత్రి వద్ద జరిగిన మేడే సభను ఉద్దేశించి కందారపు మురళి ప్రసంగించారు. తుడా కార్యాలయం వద్ద హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మాలలో సిఐటియు నగర నేతలు టి.సుబ్రమణ్యం, కే.వేణుగోపాల్, మాధవ్, ఎన్.డి. శ్రీనివాసులు, రాధా కృష్ణ, బుజ్జి, చిన్నా, రఘు, ఆర్.మల్లికార్జునరావు, గంగులప్ప, చంద్రశేఖర భాగవతార్, హాకర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్, రుయా ఆసుపత్రి నాయకులు మునిచంద్ర, నరసింహులు, గురవయ్య కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం... కృపాలక్ష్మిని గెలిపించుకుందాం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలాన్ని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని గెలిపించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆళత్తూరు పంచాయతీ ఈడిగపల్లి, టీటీ కండ్రిగ, కొత్తూరు, ఆళత్తూరు, లక్ష్మీపురం, సీకాయపట్టెడ గ్రామాల్లో ఎంపీపీ లత, సర్పంచ్ గీతాంజలి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగనన్న ప్రభుత్వం ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి కుటుంభానికి నవరత్నాల పథకంలో భాగంగా కలిగిన లబ్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిభా గాంధీ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆశీర్వాధంతో విమానాన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గంగాధం నెల్లూరు నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశారన్నారు.నమ్మకానికి బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అయితే అబద్దాలకు అడ్డాగా చంద్రబాబు నిలుస్తున్నారని. గుర్తు చేశారు. స్వాంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాలకు బీసీలకు సమన్యాయం జరిగిందని అది బీసీ సామాజిక వర్గం గుర్తుపెట్టుకుని జగనన్నకు సీఎంగా పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బీసీలకు రాజ్యాధికారం కల్పించే దిశగా కృషి చేశారన్నారు. అనంతరం గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా టీడీపీకీ కంచుకోగా ఉంటున్న కొత్తూరు గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బీసీ నాయకులు నాయకులకు ఇంటింటా మంగళహారతులు పట్టి. పూలవర్షం కురిపించారు. అదే విధంగా ఆళత్తూరు. ఈడిగ పల్లి గ్రామాల్లో కూడా ప్రజలు బ్రహ్మారథం పట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఫి లతా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్రాజు, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ,తెలికాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి జగదీష్ జిల్లా కోశాధికారి ధనంజయరెడ్డి, జేసీఎస్ . కన్వీనర్ పురంధర్, శ్రీనివాసులు నాయుడు, సర్వేస్వర్,జయకుమార్, దర్మయ్య, మునికృష్ణ,చిట్టి, చిరంజీవిరెడ్డి, మునేంద్ర రామిరెడ్డి, నాగరాజు ఆచారి, శేఖర్రెడ్డి, నాగరాజు శెట్టి, మాధవయ్య, మహదేవ్, దాము, రాజేంద్ర, రవీంద్ర, ఈశ్వరయ్య, ఆర్.బాలాజీ, రాజేంద్ర, రాంబాబు పలువురు పాల్గొన్నారు.

## పాలమకులపల్లిలో గడప గడపకు వైకాపా

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం పరిధిలో నీ పాలమకులపల్లి బందార్లపల్లి ఇందిరా నగర్ మొగిలి వారి పల్లి బంగారుపాలెం మండల వైయస్ఆర్సీపీ నాయకుల ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఎంతో ఆనందకరంగా ఉందని గ్రామస్తులు మహిళలు తెలిపారు. అలాగే నవరత్నాల కార్యక్రమం మాకెంతో ఉపయోగపడిందని గ్రామస్తులు తెలియజేశారు. మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని మహిళలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాంచంద్రారెడ్డి .రాష్ట్ర పాలయకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్, జడ్పీటిసి సోమశేఖర్, ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీ శిరీస్ రెడ్డి సింగల్ విండో. అధ్యక్షులు. దత్తాత్రేయ రెడ్డి, ఎంపిటిసి శ్యామల సుబ్రహ్మణ్యం సర్పంచి శ్రీనివాసులు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, శరత్ రెడ్డి,దత్తాత్రేయ రెడ్డి పాలక్షి రెడ్డి, అరుణా మల్ రెడ్డి, బిసి నాయకులు దొరస్వామి సుబ్రహ్మణ్యం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, యువత ఉపాధ్యక్షులు, మహేంద్ర, మనోహర్ చంద్రశేఖర్ రెడ్డి మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర, వైస్‌సర్పంచ్ అమ్ములు కృష్ణమూర్తి. త్యాగరాజులు మునేంద్ర, బాలాజీ, స్టూడెంట్ విభాగా నాయకుడు శైలేష్ బంగారు పాళ్యం ఉపసర్పంచ్ కామరాజు, రఘు,రాగి మాను పెంట గోవిందస్వామి, ఎం.వి.గిరి ఉప సర్పంచ్ కుమాంస్వామి, మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర, రఘు పతి రాజు, వ ం ం బా ర క్ , కిరణ్, జగదీష్‌లు పాల్గొన్నారు.



## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు

- నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పచ్చని చెట్లు పర్యావరణ అభివృద్ధికి మెట్లని నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ పేర్కొన్నారు. బుధవారం వ్యర్థాలతో నిండిన ప్రాంతాన్ని శుభ్రపరచి పచ్చని మొక్కలు నాటారు నగర పాలక అధికారులు కొంగారెడ్డిపల్లి పూల మార్కెట్ వద్ద వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేస్తుండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో నగర కమిషనర్ డా. జె.అరుణ ఆదేశాల మేరకు పూల మార్కెట్ వద్దనున్న ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణకు నగరపాలక అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం సదరు ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచి మొక్కలు నాటారు. మొక్కలకు రక్షణగా కంచె ఏర్పాటు చేశారు. ఎంహెచ్వో డా.అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యర్థాలను ఇష్టారాజ్యాంగ పడేయకుండా తడి, పొడిగా వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీఇన్స్పెక్టర్ నరసింహ, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశంతో రేణిగుంట అభివృద్ధి

- బొజ్జల రిషిత రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, బొజ్జల రిషిత రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బుధవారం రేణిగుంట పంచాయతీ పట్టణ పరిధిలో ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు జరగబోయే మేలు తెలియజేస్తూ టిడిపి అందించిన ఆరు గ్యారెంటీ ల మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం ముమ్మరం చేశారు. రేణిగుంట మండలం మరింత అభివృద్ధి చెందాలంటే తప్పకుండా బొజ్జల సుధీర్ రెడ్డి నాయకత్వం రేణిగుంటకి ఎంత అవసరమని తెలియజేశారు. గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయంలో జరిగినటువంటి అభివృద్ధి పనులు గుర్తు చేస్తూ అదే స్థాయిలో రేపు ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎటువంటి అభివృద్ధి పనులకు శ్రీకరం చుడతామవని వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట



మండల అధ్యక్షుడు ముని చంద్రరెడ్డి సీనియర్ నాయకులు మునీర్, వెంకటేష్ చౌదరి, రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కొరియర్ రవి, పలువురు నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## నవరత్న పథకాలు కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం రావాలి

- అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా12,15 వార్డ్ లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి నవరత్నాలు అనే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబంలో అవ్వాతాతల పింఛన్,అమ్మ ఒడి, రైతు రుణమాఫీ, అందరికీ ఉచిత ఆరోగ్యశ్రీ వైద్యం, పేదలందరికీ పక్కా ఇల్లు, వైయస్సార్ ఆసరా, ఫీజు రీయంబర్స్మెంట్, జలయజ్ఞం, మద్యపాన నిషేధం, ఇలాంటి పథకాలని మల్ల మనకు అందుబాటు రావాలి అంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రజలు అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలన్నీ తీరుస్తా రని తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలందరూ ఈ పథకాలను గుర్తించి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు గురు నాగరాజు,కొల్లూరు హరినాథ్ నాయుడు,ఆవుల శ్రీని వాసులు, అస్లాం,మాధవరావు జై పవర్, స్వర్ణ మూర్తి, పగడాల రాజు, ఉదయ్ కుమార్, మొగరాల గణేష్,చాంద్ భాషా, పూడి రవి, ఉత్తరాజ శరణకుమార్, జయ, జలగం కిషోర్, గరికిపాటి చంద్ర,గోపాల్ రెడ్డి,పసల కుమాం స్వామి, శ్రీవారి సురేష్,కృష్ణ, రాజేంద్ర, సురేష్, ఎంఆర్ మురళీ, రాజా ముదిరాజ్, హంస మనోహర్, ఇబ్రహీం, కిరణ్, బాలశెట్టి నరసింహులు, శంకర్, పటాన్ ఫరీద్, వల్లం గోపి, షేక్ జూబ్లీషా, వేలూరు రమేష్, గాంధీ, ఫియాజ్, బుగ్గ హరి, కుమార్, శ్రీనాథ్,ముని, రాఘవ, దినేష్, మనీ రెడ్డీ, ప్రకాష్, జూమ్లేష భాయ్, మురళి,జయ,విజయ్ కుమారి, లతా, సుశీల, సాగర్, షర్మిల ఠాగూర్, జైశ్రీ, ఈశ్వర్ సాయి, మనోజ్, వినోద్‌కుమార్, వంశీకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమానికి అధికార మిద్దాం

**- ప్రజాగళం ఇంటింటా ఎన్నికల ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సంక్షేమానికి అధికారం ఇవ్వాలని గురజాల ప్రతిమ పిలుపునిచ్చారు. ఈ మేరకు చిత్తూరు నగరంలో బుధవారం 10, 39, 29, 20 డివిజన్లో పరిధిలోని బీవీ రెడ్డి కాలనీ, పీ హెచ్ వాడ, మిట్టూరు, ఇరువారంలలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదవ డివిజన్ పరిధిలోని బీవీ రెడ్డి కాలనీలో గురజాల ప్రతిమ,మాజీ కార్పొరేటర్ లక్ష్మి, ఇన్చార్జ్ శేషాద్రి నాయుడుతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని కోరారు. 39వ డివిజన్ పరిధిలోని పీ హెచ్ వాడలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, తనయుడు సీకే సాయి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ రాణి, మాజీ కౌన్సిలర్ పుష్పలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. 29వ డివిజన్ పరిధిలోని మిట్టూరులో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు మాజీ నగర ప్రధాన కార్యదర్శి టి నరేష్, డివిజన్ ఇంచార్జ్ వినోద్ లు ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను అందించి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. 20 డివిజన్ పరిధిలోని ఇరువారం, పోతంబట్టులలో గురజాల ప్రతిమ, వైవీ రాజేశ్వరి, క్లస్టర్ ఇంచార్జి అశోక్, డివిజన్ ఇంచార్జి రమేష్ లు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రగిరి కోటపై టీడీపీ జెండా ఎగరేయడం ఖాయం

**- టీడీపీ నేత డాలర్స్ దివాకర్ రెడ్డి ధీమా**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విజయం కోసం బుధవారం డాలర్స్ దివాకర్ రెడ్డి తనపల్లి, కుంట్రపాకం పంచాయతీలలో బుధవారం విస్తృత ప్రచారం చేశారు.ఆయనకు ఉమ్మడి కూటమి నాయకులు, దివాకర్ రెడ్డి అభిమానులు, స్తానిక ప్రజలు కలిసి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అడగడుగునా మహిళలు హారతులు పట్టారు.దివాకర్ రెడ్డి ప్రతీ ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తనపల్లిలో...బాల చంద్రా రెడ్డి, సందీప్ రెడ్డి, మన్మధ రెడ్డి, దయాకర్, లోకనాథ్ రెడ్డి, కుంట్రపాకంలో రామ మూర్తి, చెంచు రెడ్డి, ముని కృష్ణ యాదవ్, నాగరాజు, కుమార్, ఖాదర్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను గెలిపిద్దాం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 45వ డివిజన్ అధ్యక్షులు లోకనాథ్ యాదవ్ తెలిపారు. బుధవారం తిరుపతి నగరంలోని ప్రగతి నగర్ అయ్యప్ప కాలనీ పోస్టల్ కాలనీ శివ జ్యోతి నగర్ ప్రాంతాలలో కూటమి కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి మేనిఫెస్టో జనరంజికంగా ఉందని, యువత, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, అన్ని కులాల వారికి మేలు చేసే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జగన్నాథం, మధుసూదన్ యాదవ్, రవి, కిరణ్, తులసి, సుజాత, సూరిబాబు, బాలరాజు, లోకేష్, ఐసమ్మ, నాయుడమ్మ, గోళ్ళ లోకేష్ నాయుడు పాల్గొన్నారు.



# ముగిసిన గోపాల స్వామి వసంతోత్సవాలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో వసంతోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి. శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణ మొదటి గంట కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో మధ్యాహ్నం ఆలయం వద్ద వేణుగోపాల స్వామికి, కోదండరాం స్వామి వారికి స్నాపన తిరుమంజనం, పాలు, పెరుగు, తేనే, హరితహారం చందన కూడిన తిరుమంజనం నిర్వహించారు. స్వామివారికి ఆలయం వద్ద ఆస్థానం ఆస్థానం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, సీతా లక్ష్మణ సమేత కోదండ రామ స్వామి ఉత్సవముత్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణ ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి తీర్చుకున్నార. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ పార్థసారథి, సూపర్ నెట్ సురేష్ కుమార్, ఆలయ అధికారి కుమార్, ప్రధాన అర్చకులు, దాశరథి, గోపాల్, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# తొట్టంబేడు మండలంలో టీడీపీ ప్రచారం

**- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం, సాంబయ్య పళ్లెం, తాగేళ్ల పల్లెం, శివనాద పురం, తొట్టంబేడు, రౌతు సూరమాల గ్రామలలో ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు గారు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని చంద్ర బాబు హామీ ఇచ్చారు. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.



# బత్తనపల్లి వాసులు టీడీపీలో చేరిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలం చౌడిరెడ్డిపల్లి పంచాయతీ బత్తనపల్లి గ్రామానికి చెందిన రమేష్ బాబు, బాబు, శీనప్ప, శంకర, హరిబాబు తదితరులు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సమక్షంలో బుధవారం టీడీపీలో చేరారు. వారందరికీ ఆయన కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.



# శ్రీపాదభట్ సేవలు అంకితభావానికి నిదర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత 30 సంవత్సరాలుగా జ్యోతిష విభాగంలో ఆచార్యులుగా పని చేస్తున్న ప్రముఖ జ్యోతిష్య శాస్త్రజ్ఞులు, వివిధ సంస్కృత శాస్త్రాల్లో నిష్ణాతులు ప్రొఫెసర్ ఎ.శ్రీపాదభట్ సేవలు అంకిత భవానికి నిదర్శనమని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం పదవి విరమణ చేసిన ఆచార్యులు ప్రొఫెసర్ ఎ.శ్రీపాదభట్ సన్మాన సభ చెలికాని అన్నారావు సభాభవనంలో నిర్వహించి ఘనంగా సన్మానించి శ్రీపాదభట్ సేవలను కొనియాడారు. విసి జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రీపాదభట్ నిరాడంబరం నిబద్ధతకు విద్యార్థుల పట్ల ఆయన చూపిన చొరవ అంకితభావానికి నిదర్శనమన్నారు. అనంతరం ఆయనను వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ, అకాడమిక్ డీన్ ప్రొ. టి.వి రాఘువాచార్యులు, జ్యోతిష విభాగం వరిష్టాచార్యులు పూర్వకులపతి డా.రాధాకాంత ఠాకూర్, వేద వేదంగా డీన్ ప్రొ. ఉన్ని కృష్ణన్ నంబియాతిరి, జ్యోతిష విభాగం అధ్యక్షులు ప్రొ. కృష్ణేశ్వర ఝూ, ఫైనాన్స్ ఆఫీసర్ వై.వి కృష్ణారావు అందరూ కలిసి సత్కరించి ఆయన సేవలను ప్రశంసించారు. శ్రీపాదభట్ విశ్వవిద్యాలయంలో జ్యోతిషవిభాగం అధ్యక్షులుగా, పరీక్షా నియంత్రకులుగా, అకాడమిక్ డీన్ వివిధ పదవులలో ఆయన పనిచేసి విశ్వవిద్యాలయానికి ఎంతో కీర్తిని తీసుకొచ్చారన్నారు. సభా సంచాలకుగా జ్యోతిష విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ కృష్ణేశ్వర ఝూ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యా ర్థులు పాల్గొని శ్రీపాదభట్‌ను సత్కరించి, ఆయనకు అభినందనలు తెలియజేశారు.



# జగనన్న పాలనతో రాష్ట్రం సుభిక్షం

**- చెంబేడులో జోరు పెంచిన వైసీపీ ప్రచారం**
**- కిలివేటి ప్రచారం విజయవంతం చేయాలని పిలుపు**
**- ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి**
**- మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగనన్న పాలనతో సుభిక్షమని వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చెంబేడు గ్రామంలో ఆయన జోరు ఎత్తున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య పాలనను తీసుకువచ్చి వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి నేడు దేశస్థాయిలో గొప్ప స్థానంలో నిలిచిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెప్పున్న మోసపూరిత మాటలను ఎవరు నమ్మకండి అని ప్రజలకు తెలియజేశారు. ఈ ఐదేళ్ల పాలన కంటే మరింత సంక్షేమ ఫలాలు కావాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. రేపు జరగబోవు ఎన్నికల ప్రచారానికి ప్రతి ఒక్కరూ భారీ స్థాయిలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి కంపత్రాలు పంపిణీ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నవాళ్ళూరుపేట నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న కిలివేటి సంజీ వయ్యను అత్యధిక మెజారిటీలో గెలిపించే విధంగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెల్లపు వెంకట రాఘవరెడ్డి, స్థానిక సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య, సోషల్ మీడియా మండల కన్వినర్ చెంబేటీ వంశీ కుమార్, సౌటూరు నాగరాజు, మూరతొట్టి గణేష్, చింతపూడి రమణ పాల్గొన్నారు.



## సీఎం పై సమతా సేవాదళ్
# విమర్శలు దుర్మార్గం

**వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర నేత మల్లారపు మధు**


సమావేశంలో మాట్లాడుతున్న మల్లారపు మధు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై సమతా సేవాదళ్ నేతలు దుర్మార్గపు ఆలోచనలతో నిందారోపణలు చేయడం దారుణమని వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు మండిపడ్డారు. బుధవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్నటి రోజున సమతా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్ దళితులను దగా చేశారని అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను బడుగు బలహీనవర్గాలకు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపి బడుగు బలహీనవర్గాల పక్షపాతిగా నిలిచిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అంతేకాక పార్టీకి సంబంధం లేకున్నా సమతా సేవాదళ్ పనిచేసే వ్యక్తి విక్టరీ ప్రసాద్ అభ్యుయ భావాలను గుర్తించి ఎస్సీ కమిషన్ చైర్మన్ గా అవకాశం కల్పించి దళితుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని స్పష్టం చేరారు. ఇది దళితులకు చేసిన మేలు కాదా అని ఆయన ప్రశ్నించారు. పెత్తందారి పార్టీ టీడీపీ నేతలు గతంలో దళితులపై దాడులు చేసి వివక్షతకు గురించి చేసి అణచివేతకు గురి చేశారని తెలిపారు. సమతా సేవా దళ్ నేతగా నీవు దళిత వర్గానికి ఏమి మేలు చేశావని ప్రశ్నించారు. నేడు ఎన్నికల వేళ ఉన్న పలంగా ఏకపక్షంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసి విమర్శలు గుప్పించడం వెనుక టీడీపీ ముడుపుల భాగోతం నడిచిందనే అనుమానాలు రేకెత్తుతోందన్నారు. మేలు చేసిన సీఎం జగన్‌ను విమర్శించి తద్వారా లబ్ధిపొందాలని చూస్తే యావత్ దళిత జాతి సహించదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసీపీ యువజన విభాగం నాయకులు నాగేంద్ర, నాని పాల్గొన్నారు.

## వైసిపి నుంచి కొనసాగుతున్న వలసలు

**- పవన్ సిద్ధాంతాలు నచ్చే జనసేనలోకి వచ్చా - వేశాలమ్మ ఆలయ మాజీ ఛైర్మన్‌లు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్నికల రాకతో వైసిపి నుంచి జనసేన పార్టీలోకి నాయకులు వలస బాటపట్టారు. పల్లవీధి వేశాలమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ లు అశోక్ కుమార్, కోదండ రెడ్డి వారి అనుచరులు 30 మంది తో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీ లో చేరారు. బుధవారం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సమీక్షంలో కోదండ రెడ్డి, అశోక్ కుమార్ లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతం వచ్చే ఆ పార్టీలో చేరాలని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆరణీ శ్రీనివాసులు గెలుపుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.


వైసీపీని వీడి జనసేనలోకి నాయకులతో ఆరణీ శ్రీనివాసులు

## ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - ఏఐటియుసి



మేడే దినోత్సవంలో ఏఐటీయూసీ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి ఏఐటియుసి ఆధ్వర్యంలో సివిల్ సప్లై గోడౌన్ శ్రీకాళహస్తిలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ టి యు తిరుపతి జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి దేవేంద్ర పెరిమిడి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడిత వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి అని పిలుపునిచ్చారు. సిపిఐ ఏరియా కార్యదర్శి గురవయ్య మాట్లాడుతూ పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అయ్యప్ప, ఏఐటీయూసీ ఏఐటియుసి నియోజకవర్గం అధ్యక్షులు మురళి, సి పి ఐ పట్టణ కార్యదర్శి రొద్ద గోపి, ప్రజా నాట్య మండలి నియోజక వర్గ కార్యదర్శి గురవయ్య, మేస్త్రి గిరి, యూనియన్ నాయకులు రుక్కు,బాబు రాజ్, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం ఉద్యమిద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని శ్రీకాళహస్తి ఐఎఫ్టీయు నాయకు రాలు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి పోలూరి శోభ పిలుపునిచ్చారు. 138 వ మేడే సందర్భంగా శ్రీకాళహస్తి ఐఎ ఫ్టియు కార్యాలయంలో కార్మిక పతా కాన్ని ఆమె ఆవిష్కరించి గౌరవ వం దనం చేశారు. ఈ సందర్భంగా పోలూరి శోభ మాట్లాడుతూ 1886 లో 8 గంటల పని దినాల కోసం కార్మికులు రాజీలేని పోరాటం చేసి తమ ప్రాణాలను పెట్టుబడిదారుల తూటాలకు అర్పించారన్నారు. ఆనాడు వారు చేసిన త్యాగ ఫలితమే నేడు ఎనిమిది గంటల పని దినాలను యావత్ ప్రపంచంలోని కార్మికులు అనుభవిస్తున్నారని వివరించారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై అణిచివేత దోరణికి పాల్పడుతున్నాయని కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నందుకు అక్రమ కేసులు పెట్టి జైల్లో కి నెడుతున్నారని తెలియజేశారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ తరాల కోసం కార్మిక, కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద నాయకురాళ్లు విజయ, సురేఖ కార్మిక జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాడితే తప్ప పాలకులు దిగి వచ్చే పరిస్థితి లేదని తెలియజేశారు. కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను, పెట్టుబడిదారులకు అనుకూల నిర్ణయాలను చేస్తున్న పాలకులపై పోరాటాలు చేయాల్సిన విధులేని పరిస్థితులు ఏర్పడుతున్నా యన్నారు. మేడే కార్మికుల పోరాట స్ఫూర్తి కి నిదర్శనం అన్నారు. మే డే కార్మికవర్గానికి పం డుగని అదే సమయం లో పోరాట స్ఫూర్తికి దీక్ష చేపట్టాల్సిన రోజని కూడా తెలియజేశారు. ఈ కార్య క్ర మంలో నాయకురాళ్ళు మంజుల, మోహనరాణి, జయంతి, హైమ, ప్రమీల, కిన్నెర తదితరులు పాల్గొన్నారు.


కార్మిక దినోత్సవంలో ఐఎఫ్టియు నాయకులు

## నేడు "హలో లోకేష్"

**పులివర్తి నాని**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం చంద్రగిరి మండలం, అగరాల నేషనల్ హైవే పక్కన "హలో లోకేష్ " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తెలిపారు. సుమారు 10 వేల మంది హాజరుకానున్న ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని పులివర్తి నాని పేర్కొన్నారు. భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలని, యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని 'హలో లోకేశ్' కార్యక్రమాన్ని నారా లోకేష్ చేపట్టు తున్నట్లు తెలిపారు. యువతీ యువ కులు భారీ స్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పులి వర్తి నాని పిలుపునిచ్చారు.

## కార్మికులకు ఉచిత వైద్య శిబిరం


కార్మికుల వైద్య శిబిరంలో ఎంజీఎం డాక్టర్లు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శ్రీకాళహస్తి కార్మిక సోదరులకు ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు 100 మంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజీఎం డాక్టర్‌లు శిబిరంలో పాల్గొన్న వారి ఆరోగ్యానికి అవసరమైన సలహాలు, సూచనలు తెలియ చేసారు. వారికి అవసరమగు పరీక్షలు, మందులు పూర్తి ఉచితంగా అందించారు. ఈ వైద్య శిబిరం సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ప్రతీ ఒక్కరి ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం హాస్పిటల్స్ స్థాపిం చినప్పటి నుండి ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు ఆరోగ్య అవసరతలు తెలియచేస్తున్నామని ఈ రోజు మే డే కార్మిక దినోత్సవ సం దర్భంగా ప్రతీ కార్మికుని ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఈ నెల 5 వ తేదీ వరకు హాస్పిటల్స్ నందు ఉచిత కన్సల్టేషన్ ఫీజు మరియు ఎలాంటి వైద్య పరీక్షలైనను 50 శాతం రాయితీతో వైద్య సేవలు అందిస్తారని తెలి పారు. హాస్పిటల్స్ నందు 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందు బా టులో వుంటాయని, ఆరోగ్యశ్రీ, పలు రకాల ఇన్సూరెన్సు సేవలు అందు బా టులో కలవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వివేక్ చైతన్య (గుండె వైద్య నిపుణులు), డాక్టర్ అర్చన, డాక్టర్ పవన్, డాక్టర్ పార్తీపన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు మేడే శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తి పట్టణం ఎమ్మెల్యే కార్యాలయంలో కార్మికులతో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కార్మికులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కా ర్మికులు ఎమ్మెల్యేని సన్మానించి ధ న్య వాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బిఎంఎస్ ఆర్ ఆటో యూనియన్ ప్రెసిడెం ట్ సురేష్, కార్మిక సోదరులు కన్న య్య, బాలసుబ్రమణ్యం, మునస్వామి, రాజా, రాజమౌళి పాల్గొన్నారు.


కార్మికులతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

## మధుసూదన రెడ్డికి మరో అవకాశం ఇవ్వండి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా నా భర్త బీపు మధుసూదన్ రెడ్డికి మరో అవకాశం కల్పించాలని ఇంటింటి ప్రచారం చేపట్టిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీ వాణి. బుధవారం రేణిగుంట పంచాయతీ పరిధిలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో వేణుగోపాల పురం, వడ్డిమిట్ట, శివ కుమార్ నగర్ 167,168 బూత్ లలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ ప్రతి గడప గడపకు వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వాటి ప్రతిఫలాలను వివరించామని అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మల్ల రెండెంతులు జరగాలంటే రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మీ ఎమ్మెల్యేని మళ్లీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించి మధుసూదన రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించవలసినదిగా ఆమె ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సిద్ధగుంట సుధాకర్ రెడ్డి జడ్పిటిసి సంధ్య, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ , ఎన్నికల పర్యవేక్షకుడు నెమలి పార్థసారథి రెడ్డి, సర్పంచ్ లు నగేష్ పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమమైన వృతి ఉపాధ్యాయ వృత్తి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉత్తమమైందని ఛాత్రోపాధ్యాయులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని కార్వేటి నగరం ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ కళాశాల ప్రధానాచార్యులు, మరియు తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి శేఖర్ సూచించారు. కార్వేటి నగరం డైట్ కళాశాలలో కోర్స్ 2022-2024 సంవత్సరం పూర్తి చేసి వెళుతున్న రెండో సంవత్సరం ఛాత్రోపాధ్యాయుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోర్సు పూర్తి చేసుకున్న చాత్రోపాధ్యాయులు, దీక్ష పట్టుదలతో చదివి ప్రభుత్వం త్వరలో నిర్వహించబోతున్న డీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలని ఆకాంక్షించారు. కార్వేటినగరం డైట్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఉత్తమ ఉపాధ్యాయులుగా మెల గాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక బృందం ఛాత్రో పాధ్యాయులకు ఉపయుక్తమైన సూచనలు అందించి, వారికి ఉత్తమ భవిష్యత్తు ఉం డాలని తమ ఆకాంక్షలను తెలియజేశారు. అనంతరం సాంస్కృతి కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ప్రభాకర్ రాజు, చంగల్ రాజు, రఫీ, రెడ్డి వెంకట్ రమణ, దేవ ప్రసాద్, నిర్మల, సునీత ,నాగరాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేడు "హలో లోకేష్" కార్యక్రమం : పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం చంద్రగిరి మండలం, అగరాల నేషనల్ హైవే పక్కన "హలో లోకేష్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తెలిపారు. సుమారు 10 వేల మంది హాజరుకానున్న ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని పులివర్తి నాని పేర్కొన్నారు. భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దాలని, యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని 'హలో లోకేశ్' కార్యక్రమాన్ని నారా లోకేష్ చేపట్టుతున్నట్లు తెలిపారు. యువతీయువకులు భారీ స్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పులివర్తి నాని పిలుపునిచ్చారు.



## రెండవ విడత రాండమైజేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ నియోజకవర్గంలో 274 పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎంలకు రెండవ విడత కంప్యూటర్ రాండమైజేషన్ ను నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ గోష్, అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారి అదితి సింగ్ పరిశీలించారు. బుధవారం ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయమైన తిరుపతి అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో ఈవీఎంలను పోటీ చేస్తున్న అభ్యర్ధుల సమక్షంలో ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. కేటాయించిన ఈవీఎంలను అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్ కు ఒక కంట్రోల్ యూనిట్, ఒక వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్స్ కేటాయించామని తెలిపారు. ఏఏ పోలింగ్ కేంద్రాలకు ఏఏ ఈవియంలను, వివి ఫ్యాట్లను కేటాయిస్తున్నామనే విషయాలను పోటీ చేస్తున్న అభ్యర్ధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



## శెట్టిపేటలో ఊపందుకున్న ప్రచారం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీ మేకల చిన్నేపల్లిలో వైకాపా ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రాంభించారు. సర్పంచ్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మన జగనన్న పాలనలో నవరత్నాలను శృష్టించి, సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని, మన కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని ,రైతుభరోసా,అమ్మఒడి,చేయూత,విద్యాదీవెన వంటి పథకాలు,అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వాలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఈ రోజు మన పిల్లలు మంచిగా ఇంగ్లీషు మీడియం చదువుచున్నారు అంటే కారణం జగనన్నే అని, ఆయన అన్నారు.కావున రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని,పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి,శంకరప్ప,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యం కోసం హస్తం గుర్తుపై ఓటెయ్యండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జోరుగా డాక్టర్ రాజేష్ నాయుడు పోతుకుంట ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రతీదిలో తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నెలవల ప్రచారం విజవంతం చేద్దాం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెళ్లకూరు పంచాయతీ నందు టీడీపి అభ్యర్థి నెలవల విజయ్‌శ్రీ ప్రచారం విజయవంతం చేయాలని మండల టీడీపి ఎస్.సి. సె.ఎల్ అధ్యక్షులు కన్నలి వాసు అన్నారు. వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న నెలవల విజయ్‌శ్రీ ప్రచారానికి మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని వారు అన్నారు.





## ద్రౌపతి ధర్మరాజుల విగ్రహాలు ఊరేగింపు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

మండలంలోని జక్కిదన మహాభారతం ఉత్సవాలు ప్రారంభానికి ముందు ద్రౌపతి ధర్మరాజుల విగ్రహాలను ఊరేగింపు చేశారు. మండలంలోని నాంబాలపల్లి గ్రామంలో బుధవారం విగ్రహాలను ఊరేగించడంతో గ్రామ ప్రజలు హారతులు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు.

## ఉద్యోగ భద్రత,కనీస వేతనాల కోసం.. మే డే స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**- ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపు**



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** దేశంలో కార్మిక వర్గం తీవ్రమైన పోరాటాలకు సమాయత్తం కావలసిన అవసరం ఉందని ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపునిచ్చారు. 138వ మే డే సందర్భంగా నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో కార్మిక పతాకాన్ని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వెంకయ్య ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ 1886లో 8 గంటల పని దినాల కోసం కార్మికులు రాజీలేని పోరాటం చేసి తమ ప్రాణాలను పెట్టుబడిదారుల తూటాలకు అర్పించారన్నారు. ఆనాడు వారు చేసిన త్యాగ ఫలితమే నేడు ఎనిమిది గంటల పని దినాలను యావత్ ప్రపంచంలోని కార్మికులు అనుభవిస్తున్నారని వివరించారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై అణిచివేత దోరణికి పాల్పడుతున్నాయని కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నందుకు అక్రమ కేసులు పెట్టి జైల్లోకి నెడుతున్నారని తెలియజేశారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ తరాల కోసం కార్మిక, కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఢిల్లీలో ఏడాదికిపైగా ఆందోళన నిర్వహించి స్ఫూర్తిదాయకంగా రైతులు పోరాటం నిలిచిందన్నారు. ఐఎఫ్టియు సీనియర్ నాయకులు పి.వెంకట రత్నం మాట్లాడుతూ మేడే కార్మికుల పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. కార్మికవర్గం నాయకత్వాన దేశంలో పాలన కొన సాగనంతవరకు పెట్టుబడిదారులకు సామ్రా జ్యవాదులకు అనుకూల నిర్ణయాలను చట్టాలు వస్తూనే ఉంటాయన్నారు. మే డే కార్మిక వర్గానికి పండుగని అదే సమయంలో పోరాట స్ఫూర్తికి దీక్ష చేపట్టాల్సిన రోజని తెలియజేశారు. అనంతరం ఏపీ ఆశవర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు అనుబంధం) ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కాలనీ, ఎన్జీవో కాలనీ, తిరుమలరెడ్డి నగర్ పిహెచ్సిలో, ప్రకాశం రోడ్డులోని డిస్పెన్సరీ వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్య దర్శి పీ.రాణి, తిరుపతి నగర అధ్యక్షు రాలు కన్మణి,నగర కమిటీ సభ్యులు కవిత, నందిని, శాంతిప్రియ, లక్ష్మి సరస్వతి, కృప,తులసి, ప్రమీల, సంధ్య, పద్మ, పాల్గొన్నారు. తిరుపతి నగర ఆటో వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు అనుబంధం) ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్ జివిఎస్ ఆర్ట్స్ కాలేజీ బైరాగి పట్టెడ,వాణి నగర్, బోత్ హాస్పిటల్, గురవారెడ్డి నగర్, సుభాష్ నగర్,ఎల్ఐసి ఆఫీసు, నవ్య నేత్రాల వద్ద ఐఎఫ్టియు సీనియర్ నాయకులు పి.వెంకట రత్నం కార్మిక జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ ఫెడరేషన్ తిరుపతి నగర అధ్యక్షులు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి కె.విజయ్‌కుమార్, ముని కుమార్, జక్కల వెంకటేష్,ఏ.వెంకటేష్, జి.జ్యోతి కుమార్, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## చింతామోహన్‌ను గెలిపించండి

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతా మోహన్ గెలుపు కోసం తిరుపతి నగర కాంగ్రె స్ అధ్యక్షులు యాం ్లపల్లి గోపి ఆధ్వర్యంలో నగరంలోని గాంధీ రోడ్డు, సున్నపు వీధి, కాపీ వీధి,హెడ్ పోస్ట్ ఆఫీస్ పరిసర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. యార్లపల్లి గోపి మాట్లా డుతూ ఈ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉంది కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఓటు వేయాల్సిన సందర్భంవచ్చింది.రాష్ట్రంలో జగన్, చంద్రబాబు నాయుడులు నరేంద్ర మోడీకి మద్దతిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు.కాబట్టి ఈ ఎన్ని కలలో తిరుపతి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, తిరుపతి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ భాను ప్రకాష్, తిరుపతి నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజు, ఎన్ఎస్.యూఐ తిరుపతి అధ్యక్షులు షేక్ జావేద్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ శాంతి యాదవ్, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ ముని శోభ,తిరుపతి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఏఐయుడబ్ల్యూ ఈసి తిరుపతి జిల్లా అధ్యక్షులు పోతల భాస్కర్, ఏఐడబ్ల్యూ ఈసి తిరుపతి అధ్యక్షులు మక్బూల్, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కార్యదర్శి భాగ్యరాజ్, వెదురుకుప్పం మండల అధ్యక్షుడు ఉమేష్,పీసీసీ సభ్యులు పరదేశి, తిరుపతి నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నరేష్,తిరుపతి నగర కాంగ్రెస్ కార్యదర్శి చంద్ర, త్రినాధ్ పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల పరిశీలకురాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను పుంగనూరు, మదనపల్లి, తంబళ్ళపల్లి, పీలేరు నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల పరిశీలకురాలు కవిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.గత వారం అమ్మవారిని దర్శచుకున్న కవిత అమ్మవారి పుష్పము అడిగి తన కోర్కెను తీర్చవలసినదిగా వేడుకున్నారు. వారం లోపలే అమ్మవారు కటాక్షించి వారికోరిక నెరవేరినదని అందువలన నేడు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అమ్మవారి దర్శనార్థం వచ్చిన వారిని కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి తాహాశిల్దార్ శివరాముడు,దిగువపల్లి గ్రామరెవిన్యూ అధికారి రాజన్న, సర్వేయర్ ప్రకాష్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా : థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మే 13న జరుగు శాసనసభ ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గం ప్రజలు తమకు అవకాశం ఇవ్వాలని, దీంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని జీడీ నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం.థామస్ అన్నారు. బుధవారం మండలంలోని గోవింద వారి పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. థామస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా పాటుపడతానని వివరించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద్ రావు వారి బృందం, మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు మోహన్ మురళి, గురుసాల కిషన్ చంద్, రాజశేఖర్ వర్మ, గురు స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నగలు స్వాధీనం..

**- జువెనైల్ హెూంకు ముద్దాయి**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** చెడు వ్యసనాలకు అలవాటుపడి వచ్చే డబ్బు జల్సాలకు సరిపోక సులంభంగా డబ్బు సంపాదించాలని దొంగతనాలకు పాల్పడిన ఓ వ్యక్తిని పెద్దపంజాణి పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. పెద్దపంజాణి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు పెద్దపంజాణి మండలం డి.రాజులూరు గ్రామానికి చెందిన రెడ్డప్ప కుమారుడు గోవర్ధన్ జల్సాలకు అలవాటు పడి ఎవరు లేని ఇళ్ళల్లో దొంగతనాలు చేస్తున్నాడని, తాళం వేసిన ఇళ్లను గుర్తించి పలమనేరు, పుంగనూరు, పెద్దపంజాణి, చౌడేపల్లి మండలాలలో దొంగతనాలు చేసేవాడు. ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిని పట్టుకోవాలనే చిత్తూరు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలమనేరు రూరల్ సిఐ క్రిష్ణమోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయగా పెదపంజాణి ఎస్సై శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది ముద్దాయిల కోసం గాలిస్తుండగా బుధవారం చౌడేపల్లి-రాయలపేట రోడ్డులోని చెన్నారెడ్డిపల్లి క్రాస్ వద్ద ఒక వ్యక్తి బ్యాగ్ పటుకొని పోలిసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా తన సిబ్బంది సహాయముతో సదరు వ్యక్తిని పట్టుకొని పోలీసులు తమదైన శైలిలో విచారించగా తన పేరు గోవర్ధన అని చెడు వ్యసనాలకు అలవాటుపడి తాళం వేసిన ఇళ్లను గుర్తించి పలమనేరు, పుంగనూరు, పంజాణి, చౌడేపల్లిలలో దొంగతనలు చేసినానని ఉదయ్ ఒప్పుకున్నాడన్నారు. అతని వద్దనుండి 146 గ్రాముల బంగారు నగలు, 200 గ్రాముల వెండి స్వాధీనం చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గతంలో కూడా ఇదే ముద్దాయి పంజాణి, గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనం కేసుల్లో పట్టుబడి జువినైల్ హెూంకు వెల్లివచ్చినాడని కూడా ఎస్ఐ చెప్పారు. నగలు స్వాధీనం చేసుకుని ముద్దాయిని మరలా తిరుపతి జువెనైల్ హెూంకు పంపించినట్లు ఆయన తెలిపారు. కాగా నేరస్థున్ని గుర్తించి బంగారు వెండి నగలను స్వాధీనం చేసుకున్నందుకు పంజాని పోలీసు సిబ్బందిని పలమనేరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మహేశ్వర్ రెడ్డి అభినందించారు.



బ్యాంకులో పెన్షన్ జమ కాని వారికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ

## బ్యాంకులో జమ కాని వారికి ఇంటివద్దనే పింఛన్ పంపిణీ

**- పింఛన్ల పంపిణీని పరిశీలించిన కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నగర కమిషనర్ డా. జె అరుణ పర్యవేక్షించారు. బుధవారం ఉదయం కమిషనర్ నగరంలోని 33, 34 వార్డు పరిధిలో డోర్ టు డోర్ పింఛను పంపిణీ కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. కమిషనర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ములను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ నగరపాలక పరిధిలో మొత్తం 16,627 పింఛన్లకు గాను. 11,587 పింఛన్లను డీబీటీ విధానంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని, మిగిలిన 5,040 మంది లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ సొమ్ములు అందించడం జరిగిందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో వార్డు అడ్మిన్, వెల్ఫేర్, ఇతర కార్యదర్శుల ద్వారా ఉదయం 6 గంటల నుంచే క్లస్టర్ వారీగా ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించారన్నారు. 92 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు ఖాతాలకు జమచేసిన పింఛన్లకు సంబంధించి సమాచారాన్ని ఇప్పటికే సంబంధిత లబ్ధిదారులకు ఫోన్ ద్వారా, స్వయంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఏదైనా కారణాలతో సొమ్ములు బ్యాంకులో జమకాని పక్షంలో అలాంటి వారికి 3వ తేదీన ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల అందించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు, సీవోలు పాల్గొన్నారు.

## రౌడీ రాజ్యం పోవాలంటే ఎన్డీఏ రావాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో భూకబ్జాలు దండాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసిపి రౌడీ రాజ్యం పోవాలంటే ఎన్డీఏ ప్రభుత్వం రావాలని ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలను కోరారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం 34వ డివిజన్ పరిధిలోని 114, 115, బూత్‌లలో ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్ ఆధ్వర్యంలో బుధవారం భవాని నగర్‌లో టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో భూకబ్జాలు, దౌర్జన్యాలు భూ ఆక్రమణలు రౌడీయిజం నశించాలంటే రానున్న ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులు గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వచ్చే ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో తిరుపతి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది ప్రజల భవిష్యత్తులో మరింత మార్పు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు 34వ యూనిట్ ఇంచార్జ్ జి.సురేష్ కుమార్, గుట్ట నాగరాజు, బూత్ కన్వీనర్లు రవి నాయుడు, భూపతి, యశ్వంత్, తిరుమల కేశవులు, రాజేశ్వరమ్మ, కొండమ్మ, రత్నమ్మ, ఆ వార్డు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి గెలుపుతోనే మరింత అభివృద్ధి సాధ్యం

**- ఇబ్బందులకు గురి చేసిన వైసీపీని ఇంటికి సాగనంపండి**
**- ఎన్డీఏ నేతల పిలుపు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు గెలుపుతో తిరుగుతున్నగరం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఎన్డీఏ కూటమినేతలు పిలుపునిచ్చారు. బుధవారం 11వ డివిజన్ పెద్దకాపు లేఅవుట్ ప్రాంతంలో తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి టిడిపి బలపరిచిన జనసేన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు లను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లు గాజు గ్లాసు గుర్తుకు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని మాటిచ్చారు. వైస్సార్సీపీ యువ నాయకుడు పెద్దకాపు లే అవుట్ లోని లాడ్జిలు, హెూటల్లు చిరు వ్యాపారస్తులు 2 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారని విషయాన్ని కూటమినేతలకు తెలియజేశారు. వ్యాపారస్తులు ఇవ్వలేమని చెప్పడంతో తిరుమలకు వెళ్లి కనెక్టింగ్ రోడ్డు ను కొట్టేసి పైపులు వేసి జెసిబి తో కాలువలు తవ్వి ప్రజలను, వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టారన్నారు. దీంతో ఆ ప్రాంతంలోని వ్యాపారస్తులు లాడ్జి యజమానులు వ్యాపారాల లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ సందర్భంగా పులిగోరు మురళి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో పెద్దకాపు లే అవుట్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ యూనిట్ ఇంచార్జి కంకణాల రజనీకాంత్ నాయుడు, టిడిపి నాయకులు ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, గాలి పవన్ చౌదరి, జలపోతు చంద్రారెడ్డి, ఈతమాకుల వెంకటేష్ యాదవ్, భారతి, శరత్, జేఎంసి వెంకటేశ్వర రావు, ఆశాజ్యోతి, జనసేన వెంకటేష్ జనార్ధన్ పాల్గొన్నారు.

## చీకట్లో ఉదయమాణిక్యం పంచాయతీ

**- వెలుగులు నింపేందుకు కృషి - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** గడిచిన 10 ఏళ్లుగా ఉదయమాణిక్యం పంచాయితీ అభివృద్ధికి నోచుకోక చీకట్లో మగ్గుతుందని, ఒక్క అవకాశం ఇస్తే వెలుగులు నింపేందుకు కృషి చేస్తానని చంద్రగిరి మండలంం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. బుధవారం యర్రావారిపాళెం మండలం, ఉదయమాణిక్యం పంచాయితీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిం చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నిక లకు ముందు ఒకలా... ఎన్నికల తర్వాత మరోలా ప్రవర్తిస్తూ నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరో పించారు. గతంలో టీడీపీ సానుభూతిపరుడైన ఎన్ఆర్ఐ అబ్దుల్ ఆలీ భాకరాపేటలో పరిశ్రమ స్థాపించి కొందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే ... వైసీపీ ప్రభుత్వం వచ్చాక కక్షగట్టి కాంపౌండ్ వాల్ తొలగించారని చెప్పారు. ఆయనకు బలవంతంగా వైసీపీ కండువా కప్పారని అన్నారు. భాకరాపేట నుంచి యలమంద వరకు డబుల్ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గల్లా అరుణ కుమారి తలకోన సిద్దేశ్వర ఆలయం అభివృద్ధికి కృషి చేసిందని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ఈ 5 ఏళ్లలో 5 వేలు కోట్లు సంపాదించి ఒంగోలుకు మకాం మార్చారని దుయ్యబట్టారు. ఒక్క అవకాశం ఇస్తే కుటుంబ సభ్యుడులా అండగా ఉంటానన్నారు.



**టీడీపీలో చేరిన వైసీపీ నేతలు....**

ఎర్రవారిపాలెం మండలం, ఉదయమాణిక్యం పంచాయతీకి చెందిన రెడ్డప్ప రెడ్డి, రమణారెడ్డి, పి.రమణారెడ్డి, రాజన్న, చెంచు రెడ్డి, యన్.గోపీనాథ్, షమీర్, రమణయ్య, ఫీరు సాబ్, రెడ్డి సాహెబ్, ఆదాం, శంకరయ్య, ఆనంద్ రెడ్డి, ఎంజి వెంకటరత్నం, శివరామయ్య, ఎం సుబ్బరామయ్య, ఎస్ సుబ్బరామయ్య, రామచంద్ర, వెంకటరత్న, రాజా మోహన, సిద్దయ్య, సురేంద్రబాబు, సురేంద్ర, రమణ నాయక్, భాను ప్రసాద్, బాలాజీ నాయక్, సిద్ధారెడ్డి, పార్థసారథి, సుబ్రహ్మణ్యం పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకండి

**సోమల, మేజర్ న్యూస్:** వైఎస్సార్ సీపీని మరోకసారి అధికారంలోకి తెచ్చే విధంగా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు సమిష్టి కృషితో పని చేయాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి తెలిపారు.బుధవారం మండలంలోని పేటూరు,అన్నెమ్మగారిపల్లె,పెద్ద ఉప్పరపల్లె పంచాయతీలలో పర్యటించారు.తొలుత దుర్గం కొండల్లో వెలసిన గార్గేయ మునీశ్వరస్వామిని దర్శించుకున్నారు.అనంతరం గ్రామాల్లో పర్యటిస్తూ పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గతంలో 2014 లో కూడా ఇప్పుడు ఉన్న బిజేపీ,జనసేనతో కూటమి కట్టి ఆచరణకు అమలు కాని 600 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ వక్కటి అమలు చేయలేదని తెలిపారు.మళ్లీ అధికారం కోసం ఇదే కూటమిలో అపద్దపు హామీను ఇస్తు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలు వారిని నమ్మదండి అని కోరారు. మరోక సారి జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇస్తే మరెన్ని సంక్షేమ పథకాలు మన గడప వద్దకే చేరుస్తారన్నారు.మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని 13 వ తేదిన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పెద్ద ఉప్పరపల్లె మసీదులో ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం సోమల హరిజనవాడలో అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్త మంగమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగాధరం, ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి,ఎంపీటీసీలు సర్వేశ్వరి, రజియా, పార్టీ మండల మైనారిటీ అధ్యక్షుడు మస్తాన్ వలీ,నేతలు శీలం బాస్కర్, బెంగళూరు సాంబయ్య, రమణారెడ్డి, బషీర్, జిలానీ, వేణుగోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, జయరాం, కొదండరాజు, బాబు రెడ్డి, పార్టీ సోషల్ మిడీయా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ బాషా, షాహీద్, షావలీ,మహబూబ్ బాషా, అబ్రరర్, ఐలా సూరి ,రమణయ్య, తాతమల్లయ్య, మొగిళప్పగారి శ్రీనివాసులు,వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

**- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి మండలం, పెంకులపాడు, విశాలక్ష్మీనగర్ తెలుగుదేశం సాను భూతిపరుల కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో వినయ్, భాగ్యరాజ్, మీర్జా, మోహన్, ప్రవీణ్, మన్సూర్, అల్లా బక్ష, రమేష్, వర్మ, పూర్ణ సాయి, శివ, రవి, కార్తీక్ తదితరులకు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి వైయస్సార్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జయరామ్ యాదవ్, సురేంద్ర యాదవ్, లోకేష్, సురేష్, ప్రవీణ్, హనుమంత్, రాజేంద్ర, కూరగాయల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న టీడీపీ ఎన్నికల ప్రచారం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని కేశవకుప్పం పంచాయతీ పరిధిలో బుధవారం మండల తెదేపా అధ్య క్షుడు చెంగల్రాయ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, బిజెపి మండల అధ్యక్షుడు రాజ టశేఖర్ తెదేపా నాయకులు జనసైని కులతో కలిసి జోరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్న యుగంధర్ ఓటర్లతో మాట్లాడుతూ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వి.ఎం థామస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని , రాష్ట్ర ప్రజల అభివృద్ధికై ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు మండుటెండను సైతం లెక్కచేయకుండా ఎంతటి కష్టాన్నయినా భరిస్తూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థిని గెలిపించుకొని, బటన్ నొక్కి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ముఖ్యమంత్రి మనకు వద్దంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, సీనియర్ నాయకులు రవిరాజు, చిత్తూరు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, మాజీ డిఎల్‌డిఏ చైర్మన్ అక్కల తిరుమలనాద్ ,సందాని, రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి ఈశ్వర్, దాము, జనసైనికులు శోభన్ బాబు భాను చంద్రారెడ్డి, సురేష్, నరేష్, మూడు పార్టీలకు నాయకు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన ఇనాం కొత్తూరు సర్పంచ్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం ఇనాంకొత్తూరు పంచాయతీ దామరకుప్పం గ్రామంలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లిడాక్టర్ వి.ఎం థామస్ సమక్షంలో వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో సర్పంచ్ మమతా మోహన్ రెడ్డి బుధవారం చేరారు.
సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్స్ మహేష్, జానకి మరియు బాలమునిరెడ్డి, శశిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, భాస్కరెడ్డి, బసవయ్య, రాజేందర్ రెడ్డి, చక్రి, మురుగారెడ్డి, మురుహర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శేషాద్రిరెడ్డి, లక్ష్మణ్రెడ్డి, రేవతి, తులసమ్మ, రేఖ, దేవరాజు రెడ్డి, మురళి, ప్రసాదు, గోపి, హరి, కృష్ణయ్య, సుధాకర్, ధనంజయలు, అంజి, లక్ష్మమ్మ, ప్రకాష్, గోవిందయ్య, రాజు, సాయి, మదన్, శేఖర్ రెడ్డి, చిరంజీవి, రామ్ రెడ్డి మరియు సుబ్బారెడ్డి పసుపు కండువా కప్పుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి, రాహుల్, గురుసాల కిషన్, బట్టే చాణిక్య ప్రతాప్, బాబు నాయుడు, చంగల్రాయిరెడ్డి, మునిరాజారెడ్డి, మునికృష్ణయ్య, రవి యాదవ్, సుధాకర్ రెడ్డి, చక్రి, గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ బాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు...

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని (మే డే సందర్భంగా) తిరుపతి నగరంలోని శ్రీ బాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా కార్మికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం తిరుపతిలోని యూత్ హాస్టల్ నందు ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎన్ ఆర్ భాష మాట్లాడుతూ గత సంవత్సరానికి ముందు శ్రీ బాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒకరితో ప్రారంభమై ఈరోజుకి 150 మంది కి పైగా సభ్యులు ఉన్నారన్నారు. శ్రీ బాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ప్రతి ఒక్క సభ్యుడికి, అలాగే వారి కుటుంబ సభ్యులకి ఆరోగ్య దృష్ట్యా, ఈఎస్ఐ కలిపించడం జరిగిందని, అలాగే కి ఆర్థిక భరోసా కూడా కల్పించడం జరిగిందని అన్నారు. ఎల్లప్పుడూ శ్రీ బాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకి అండదండలుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సభవేదిక ఆవరణంలో పెద్ద ఎత్తున వివిధ కంపెనీలకు చెందిన ఇంజిన్‌ఆయిల్స్ ని, ఇతరాత్ర మెటీరియల్స్ ప్రమోట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, భాష, గోపి, ఆచరి, మధు, సాయి కిరణ్, మోహన్, విశ్వనాథం, నాగభూషణం, మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న అంటేనే ఓ నమ్మకం

**- మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధం**
**- తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు జగనన్న అంటేనే ఓ నమ్మకం, భరోసా అని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బుధవారం చంద్రగిరిలో మన ఊరికి - మన మోహిత్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ముందుగా నాగాలమ్మ ఆలయం సమీపంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి చంద్రగిరి మార్కెట్ యార్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దారి పొడువునా "సిద్ధం.. సిద్ధం.. యుద్ధానికి సిద్ధం"..అనే లిరిక్స్ తో కూడిన పాటకు యువత ఉర్రూతలూగింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా బైక్ నడిపారు. అంతకుముందు పార్టీ శ్రేణులు మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. మిట్ట వీధికి చేరుకున్న మోహిత్ రెడ్డికి గుమ్మడి కటకు, కొబ్బరి కాయలు కొట్టిన మహిళలు హారతులు పట్టారు. ఇంటింటి కరపత్రం అందజేసి ఓటును అభ్యర్థించారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ కేంద్రంలో చేరుకొని బ్యాలెట్ నంబర్ -1 ఫ్యాన్ గుర్తు ఉండే బటన్ నొక్కాలని సూచించారు. దాసరి వీధి, జమండ్ల వీధిలో ఎన్నికల ప్రచారం అనంతరం బహిరంగ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. 2024 మేనిఫెస్టోలో జగనన్న ప్రతి వర్గానికి సంక్షేమం అందిచాలని లక్ష్యంగా రూపొందించారన్నారు. జగనన్న ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కళ్ల ముందరే కనపడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తారని, మరింత అభివృద్ధికి సంపూర్ణ మద్దతు తెలియజేయనున్నారని వెల్లడించారు. అర్హత మేరకు ప్రతి కుంటుంబానికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరుకు జగనన్న ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అమలు జరుగుతోందన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు, వైఎస్సార్ చేయూత, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, తదితర 32 సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపకు లబ్ధి చేకూరిందన్నారు. చెప్పాడంటే.. చేస్తాడంతే అంటూ.. ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేసిన ఘనత ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే జనన్నకు... మాయమాటలతో మభ్యపెట్టే ప్రతిపక్ష పార్టీ నేతకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. టీడీపీ భూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. రుణ మాఫీతో రైతులను, పసుపు కుంకుమతో మహిళలను, ఉద్యోగ అవకాశాలతో నిరుద్యోగుల దగా చేశారని ఆరోపించారు. 2014 మేనిఫెస్టో తో టిడిపి నాయకులు ఓటు అడిగే ధైర్యం ఉందా ?.. అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరణి గెలుపునకు ఇంటింటా ప్రచారం

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులును గెలిపించాలని భవాని నగర్‌లో టిడిపి 34వ డివిజన్ లో 114,115, బూతులలో ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్ ఆధ్వర్యంలో బుధవారం టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖరాయాలతో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో భూకబ్జాలు, దౌర్జన్యాలు భూ ఆక్రమణలు రౌడీయిజం నశించాలంటే వచ్చే ఎన్నికలలో ఆరని శ్రీనివాసులు గాజు గ్లాస్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వచ్చే ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే తిరుపతి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల భవిష్యత్తులో మరింత మార్పు వస్తుందని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో 34వ యూనిట్ ఇంచార్జ్ జి. సురేష్ కుమార్ గుట్ట నాగరాజు బూత్ కన్వీనర్లు రవి నాయుడు, భూపతి ,యశ్వంత్ ,తిరుమల కేశవులు ,రాజేశ్వరమ్మ ,కొండమ్మ, రత్నమ్మ, మరియు 34 వార్డు తెలుగుదేశం, జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేను వైకాపా సర్పంచే, జగనన్న అభిమానినే

**- ఎల్లసిరి సర్పంచ్ ఏనుగుల కవిత**



**చిట్టమూరు మేజర్ న్యూస్:** నేను జగనన్న అభిమానిని. వైయస్సా ర్సీపి సర్పంచినేనని తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం, ఎల్లశిరి సర్పంచ్ ఏనుగుల కవిత స్పష్టం చేశారు.బుధవారం మండలంలోని ఎల్లసిరి ఎగువ గిరిజన కాలనీలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన వైయస్సార్సీపి గూడూరు అభ్యర్థి మేరుగ మురళి పర్యటనలో పాల్గొని,ప్రసంగించారు. ఏప్రిల్ 10వ తేదీన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ బంధువు, ముఖ్య అనుచరుడు,ఎల్లసిరి మాజీ సర్పంచ్ పోలిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో,తెదేపా గూడూరు అభ్యర్థి,మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సమక్షంలో కవిత తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించారు. అయితే బుధవారం మేరుగ మురళి ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులతో కలసి ప్రచార రథంపై నుండి ప్రసంగించారు.పేదలందరికీ నేరుగా ఇంటికే సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరుగ మురళీధర్, గురుమూర్తిలకు ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ముద్రించి, అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి కామిరెడ్డి కస్తూరి రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోచారెడ్డి సుకుమార్ రెడ్డి, మాచిరెడ్డి ఆనంద్ కుమార్ రెడ్డి(రాధారెడ్డి), పి చంద్రా రెడ్డి, బుస్సారెడ్డి సుందర రామి రెడ్డి, ఈదురు జయకిషోర్, పి కేశవర్ధన్ రెడ్డి, లింగారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సన్నారెడ్డి అశోక్ రెడ్డి, పోచారెడ్డి గిరిరెడ్డి, నల్లారెడ్డి సురేంద్రరెడ్డి, చింతంరెడ్డి ప్రసాద్ రెడ్డి లతోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కార్మికులకు అండగా బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ కార్యాలయంలో టి ఎన్ టి యు సి అధ్యక్షులు రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో మీడే వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని శ్రీకాళహస్తిలో కార్మికుల అభివృద్ధి గోపాలన్న ఎంతో కృషి చేసారని తెలిపారు. రాబోయే రోజులలో నేను కూడా కార్మికులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిఎన్‌టియుసి పార్లమెంట్ అధ్యక్షులు జయరాం రెడ్డి, చౌదరి, సుబ్బయ్య, అర్ముగం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.



# మోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

**మంగళం, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ తిరుమల నగర్ పంచాయతీ కోళ్ల ఫారం నందు బుధవారం పంచాయతీ వైకాపా నాయకులు ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచుతూ మోహిత్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. వైకాపా నాయకులు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, అదేవిధంగా చంద్రగిరి నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శివశంకరరాజు మొదలియార్ రమేష్ పాల్గొన్నారు.



# గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఖత్నాలు

**కోట, మేజర్‌న్యూస్:** కోట పట్టణంలో గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం షాదీ ఖానా లో ఉచిత ఖాత్నా కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు చెందిన చిన్నారులకు ఉచిత కట్నాలు చేశారు. జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఉచిత ఖత్న్ కార్యక్రమం చిన్నారులకు వేసవి కాలంలో అనుకూలంగా, విశ్రాంతి తీసుకోవడానికి విద్యార్థులకు అనుకూలమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కోవూరుకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా నేతృత్వంలో ఉచితకత్నను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫౌండేషన్ ఫౌండర్ షేక్ జలీల్ అహ్మద్, ఎంపిటిసి షేక్ షంషుద్దీన్, నాయబ్ రసూల్, బాబు పాల్గొన్నారు.



# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ఐఎఫ్.టియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటలకు సన్నద్ధం కావాలని ఏ.పీ ప్రగతిశీలా అంగన్వాడీ వర్క్స్ ఎల్పర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి.యు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఆర్ జ్యోతి, చిత్తూరు జిల్లా ఐఎఫ్‌టియు ఉపాధ్యాక్షుడు యోగేష్ బాబు, జిల్లా రైతునాయకులు ఉమాపతినాయుడు సామాజిక సేవ కార్యకర్త మధుసూదన్ రావు బైరెడ్డిపల్లె ప్రాజెక్టు నుంచి శకుంతల రోజా తిప్పక్క సరోజ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు ఆటో కార్మికులు మద్యాహ్నం భోజన కార్మికులుపాల్గొన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో మేడే జెండాను ఆవిష్కరించి ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఖండాల్లో ఎగేరే ఓకే ఒక జెండా ఎర్రజెండా మాత్రమే అని అన్నారు. ప్రపంచలో సమస్యలు పరిష్కారం మార్గం చూపింది ఎర్ర జెండా ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.



# వన్యప్రాణులకు నీటి తొట్టెలు ఏర్పాటు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పలమనేరు నుండి మొగిలి ఘాటు వరకు అడవిలోని వన్యప్రాణుల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగినది అలాగే పండ్లు క్యారెట్టు దోసకాయ ప్రతి నీటి తొట్టి వద్ద ఉంచడం జరిగినది. ప్రతి రోజు జిలాని ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్లతో నీటితో తొట్టెలను నింపటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై,ఉపాధ్యక్షులు శ్రీపురం సీతా రామయ్య, కార్యదర్శి నరసింహులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీలు, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు రామచంద్ర, విజయ్ కుమార్ దేవరాజులు, నారాయణప్ప, సాంబయ్య, సహాయ సహకారాలు అందించిన సీతారామయ్య, జిలానిని పలమనేరు పరిరక్షణ సమితి ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.



# చౌడేపల్లిలో ఘనంగా గంగజాతర

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని నడివీధి గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ఆచారం ప్రకారం ఆచార్యులు అమ్మవారిని ప్రతిష్ఠించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవంగా జంతు బలిదానాల మధ్య అమ్మవారిని వేకువజామున ప్రతిష్ఠిస్తారు. పెద్ద ఎత్తున మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు నడివీధి గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# టీడీపీ అంటే అభివృద్ధికి చిహ్నం

**- మాజీ స్కిట్ కాలేజ్ చైర్మన్ వంజవాకం గురుదశరథన్**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో గాండ్ల కులస్తుల ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా రాంబట్ల పల్లి, గొట్టి పూడి ప్రచారం నిర్వహించిన శ్రీకాళహస్తి గాండ్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మరియు స్కిట్ కాలేజీ మాజీ చైర్మన్ వంజవాకం గురు దశరథన్. తదనంతరం వారు మాట్లాడుతూ టిడిపి అంటే అభివృద్ధికి చిహ్నమని సర్వజన సంక్షేమం కోసం సర్వతోముఖాభివృద్ధి కోసం బాబును మళ్లీ గెలిపించుకుందామని ఇటీవల చంద్రబాబు నాయుడు ప్రకటించిన బిసి డిక్లరేషన్ కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంచుతూ గాండ్ల కులస్తులను ఐక్యత పరుస్తూ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అయినటువంటి వెలగపూడి వరప్రసాద్ ని మరియు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బలపరిచిన అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గాండ్ల,తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వహక కార్యదర్శి గాండ్ల నెమలూరు బుజ్జి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్రయ్య, బిజెపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల ముని రాజా, గాండ్ల కొలతూరు కుమార్, గాండ్ల సిద్దలయ్య, గాండ్ల సుబ్రహ్మణ్యం, గాండ్ల బాలకృష్ణ, గాండ్ల ప్రకాష్, గాండ్ల లక్ష్మీనారాయణ, గాండ్ల శంకర్ పాల్గొన్నారు.



# కూటమికి ఓటు.. ముస్లిం జాతికి చేటు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అడుగడుగునా వంచిస్తూ యావత్ ముస్లిం జాతినీ అణచివేతకు గురి చేసే బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి ఓటు చేస్తే యావత్ ముస్లిం జాతి మనుగడకే పెనుముప్పు తప్పదని వైఎస్ఆర్సీపీ ముస్లిం మైనారిటీ నేతలు స్పష్టం చేశారు. బుధవారం గిడ్డంగి వీధిలోని ఖాద్రి ఆశ్రమంలో ముస్లిం నేతల సమావేశం నిర్వహించి ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో అధికారం కోసం కూటమి కుట్ర పూరిత కుయుక్తులు, మోస పూరిత ప్రలోభాలతో మభ్యపెట్టే విధానాలపై చర్చించి ఎన్నికల వేళ అధికారం కోసం కూటమి మోసాలను 'తిప్పికొట్టాలని సమిష్టి నిర్ణయం ముస్లింలను సంక్షేమం కోసం సమిష్టి నిర్ణయం తీసుకున్నారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ సయ్యద్ సఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి. ఎస్.ఖాదర్ బాషా, రాష్ట్ర కార్యదర్శి చాంద్ భాషా మాట్లాడుతూ ఈనెల 13న జరుగనున్న సార్వత్రి ఎన్నికలు ముస్లింలకు ఎంతో కీలకమైనవని తెలిపారు. గతంలో 14 ఏళ్ల టీడీపీ పాలనలో ముస్లింలకు చేసిన మేలు ఏమి లేక వారి అణచివేతకు గురి చేస్తూ దగా చేసిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై నిత్యం వివక్షతో వారి సర్వనాశనానికి పూనుకుందన్నారు. నేడు ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, టీడీపీ, జనసేన అధికార కాంక్షతో కూటమిగా మారి మరోమారు దగా చేసే కుట్రలకు సాల్పగుతోందన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో బూటకపు మాటలతో మభ్యపెట్టేందుకు కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు. కూటమి మాయలో పడి ఓటు వేస్తే ముస్లింలు మనుగడకే పెను ప్రమాదంగా మారుతుందన్నారు. అంతేకాక భవిషత్ తరాల భవిష్యత్తు కూడా అంధాకారంలో నెట్టి ద్రోహం చేసిన వారమవుతామన్నారు. రాష్ట్రంలో ముస్లింల కష్టాలను గుర్తించి వారికి 4 శాతం రిజర్వేషన్ కల్పించిన చరిత్ర డాక్టర్ వైఎస్ఆర్కే దక్కిందన్నారు. తండ్రి బాటలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి పయనిస్తూ ముస్లిం సంక్షేమానికి కృషి చేయడంతో పాటు వారికి చట్టసభల్లో అవకాశాలు కల్పించి రాజకీయ ఎదుగుదలకు కృషి చేసి ముస్లింల పక్షపాతిగా నిలిచారన్నారు. మాట తప్పని తనం, ఇచ్చిన మాట నెరవేర్చే నైజం కలిగిన సీఎం జగన్నుకు ముస్లింలు అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆశ్యకత ఉందన్నారు. నమ్మించే నట్టేట ముంచే కూటమి మోసపూరిత మాటలు నమ్మద్దని, ముస్లింల అభ్యున్నతికి కాంక్షించే వైఎస్ఆర్సీపీని బలోపేతం చేసేందుకు యావత్ ముస్లింలు సన్నిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు అబ్దుల్ గఫూర్, నిజాముద్దీన్, ఇస్మాయిల్, ఇమ్రాన్, ఇనప్తుల్లా, అహ్మద్. విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి అమీర్ పాల్గొన్నారు.



# ఈతకు వెళ్ళి వ్యక్తి మృతి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
ఈతకు వెళ్ళి వ్యక్తి మృతి చెందిన సంఘ టన చౌడేపల్లిలో చోటుచేసుకుం ది. ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు కథనం మేరకు తిరుపతికి చెందిన రమేష్ (40) గంగజాతర సందర్భంగా బంధువుల ఇంటికి వచ్చాడు. అనం తరం బోయకొండ రోడ్డులోని బాల సిద్దప్ప బావివద్దకు ఈతకు వెళ్ళి మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక శాఖ అధికారి సుబ్బరాజు తన సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు కేసునమోదుచేసుకొని మృతదేహాన్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# తేదేపాతో అన్ని వర్గాలకు న్యాయం

**కోట, మేజర్‌న్యూస్:** తెదేపాతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని శ్రీనివాస సత్రం, గున్నం పడియ, కొత్తపట్నం, యమదిన్నె పాలెం, వావిళ్ల దొరువు, గోవిందపల్లి, గోవిందపల్లి పాలెం, దొరువుకట్ట,దైవాలుదిబ్బ, అల్లంపాడు, పుచ్చలపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రతి గ్రామంలో రోడ్ షో నిర్వహించి మేనిఫెస్టో పై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలోని ప్రజల బాధలను,కష్టాలను తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం ప్రభుత్వాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. తెలుగు దేశం, జనసేన విడుదల చేసిన ఎన్నికల అజెండా చాలా బాగుందని ప్రజలు కూటమికి పట్టం కట్టాలని గూడూరు టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, పాదర్తి కోటారెడ్డి, ఎరటపల్లి వసంత కుమార్ రెడ్డి, రమేష్, కందల బాలకృష్ణ యాదవ్, రామలింగారెడ్డి, బిజెపి నాయ కులు గిరిరెడ్డి, పనబాక కోటేశ్వరరావు, పురుషోత్తం రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయ కులు సుధాకర్ ,వాటం భేటీ చెంగల్ రావు, తీగల సురేష్ బాబు, శంషుద్దీన్, తిరు మూరు మురళి, ఎన్నమాల అనుక్, ఎంపీటీసీ శశి, అంకమ్మ, వెంకట కృష్ణయ్య, పొక్కాలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

